మట్టి వినాయక ప్రతిమలను పూజించాలి

- ఎంపీ ఉదయ్ శ్రీనివాస్

కాకినాడ,మేజర్‌న్యూస్ : వినాయక చవితి వేడుకల్లో మట్టి గణపతి ప్రతిమలను పూజించి పర్యావరణను కాపాడాలని కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ పేర్కొన్నారు. స్థానిక ఎంపీ కార్యాలయంలో అడబాల ట్రస్ట్ ప్రచురించిన శ్రీ వినాయక వ్రత పుస్తకాలను ఎంపీ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపముఖ్యమంత్రి,పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ సూచనల మేరకు ప్రతి ఒక్కరు మట్టి వినాయక ప్రతిమలను పూజించాలన్నారు. మట్టి వినాయక ప్రతిమలను ఎక్కడైనా, ఏనీటిలోనైనా నిమజ్జనం చేయవచ్చని అన్నారు. వీటివలన పర్యావరణానికి ఎటువంటి హాని ఉండదని అన్నారు.మట్టి వినాయకుని పూజించాలి అంటూ ఉపముఖ్యమంత్రి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ మట్టి వినాయక ప్రతిమతో ఉన్న ఫోటోను ముద్రించి వినాయక వ్రత పుస్తకాలు పంపిణీ చేస్తున్న అడబాల ట్రస్ట్ సేవలు అభినందనీయమని ఉదయ్ శ్రీనివాస్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, నల్లం వాసు, ప్రసాద్ నాయుడు, నిమ్మకాయల వెంకటేశ్వరరావు,అడబాల సత్యనారాయణ, బుద్ధరాజు సత్యనారాయణ రాజు, ఓం నమశ్శివాయ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
17 వ
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా

సమాజ అభివృద్ధిలో ఉపాధ్యాయ వృత్తి కీలకపాత్ర

కాకినాడ, మేజర్‌న్యూస్ : సమాజంలో నాగరికతకు మూల కారణం ఉపాధ్యాయులని, ఎంతోమంది జీవితాల్లో మార్పు తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తున్న ఉపాధ్యాయ వృత్తి ఉత్తమమైనదని కాకినాడ పార్లమెంటు సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ పేర్కొన్నారు. జిల్లా పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో కాకినాడ జిల్లాలో గురువారం కాకినాడ జేఎన్టీయూ అల్లూమినియం ఆడిటోరియంలో గురుపూజోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాకినాడ పార్లమెంటు సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ షణ్మోహన్, కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ హాజరై, ఉత్తమ ఉపాధ్యాయులును ఘనంగా సత్కరించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరుచుకుని ఆయన విగ్రహానికి ఎంపీ,జిల్లాకలెక్టర్, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

సభను ఉద్దేశించి కాకినాడ పార్లమెంటు సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూకాకినాడజిల్లాలోని ఉపాధ్యాయులందరికీ గురుపూజోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.సమాజంలో ఉపాధ్యాయ వృత్తికి ప్రత్యేక స్థానం ఉందని...కొవ్వొత్తులా ఉపాధ్యాయు లు తమ జీవితం ద్వారా ఇతరుల జీవితాల్లో వెలుగులు నింపుతున్నా రన్నారు. తమ వద్ద విద్యనభ్యసించే విద్యార్థులను ఉన్నత స్థానానికి తీసుకువచ్చేలా గొప్ప నాయకుడిగా ఈ సమాజంలో ఉపాధ్యాయులు ఉత్తమ సేవలు అందిస్తున్నారని ఎంపీ తెలిపారు. సమాజంలో నాగరికతకు మూల కారణం ఉపాధ్యాయులని,ఉపాధ్యాయులు తమబోధనలతో ఎంతోమంది జీవితాల్లో మార్పు తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు.

తరాలు మారుతున్న కొద్దీ పాఠశాల విద్యార్థుల మానసిక స్థితిలో గణనీయమైన మార్పులు చోటుచేసుకున్నాయన్నారు. పిల్లల మానసిక స్థితిని దృష్టిలో పెట్టుకుని భవిష్యత్తులో మరింత సున్నితంగా విద్యాబోధన చేయాల్సిన ఆవశ్యకత ఉందని ఆయన తెలిపారు. ఉపాధ్యాయులు మానసిక దృఢత్వాన్ని పెంపొందించుకుంటూ విద్యార్థులను భావిభారత ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు.

కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ గురుపూజోత్సవం సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో పాల్గొనడంచాలా సంతోషంగా ఉందన్నారు. సమాజంలో ఉపాధ్యాయులకు మంచి గుర్తింపు ఉందన్నారు. తన తల్లిదండ్రులు ఇద్దరు ఉపాధ్యాయులేనని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తన బాల్య దినాలు, పాఠశాల రోజులను గుర్తు చేసుకున్నారు. సమాజాన్ని ఉత్తమంగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు కీలకపాత్ర పోషిస్తున్నారని, పాఠశాల స్థాయి నుంచే పిల్లల్ని చెడు అలవాట్లు బారిన పడనీయకుండా, ఉత్తమ మార్గాల వైపు పయనించేలా తమ వ్యక్తిగత జీవితం, బోధనల ద్వారా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఉపాధ్యాయదినోత్సవాన్ని పురస్కరించుకుని కాకినాడ జిల్లాలో 70 మందిని ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ మాట్లాడుతూ విద్య ద్వారానే సమాజంలో గౌరవం, మంచి గుర్తింపు వస్తుందన్నారు. తమ దగ్గర ఉన్న జ్ఞానాన్ని పదిమంది విద్యార్థులకు పంచుతూ ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతున్న గురువులందరికి ఆయన ఈ సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.జిల్లా విద్యాశాఖ అధికారి పి.రమేష్ మాట్లాడుతూ భారతదేశ మొట్టమొదటి ఉపరాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం సెప్టెంబర్ ఐదున దేశవ్యాప్తంగా ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. సుస్థిర భవిష్యత్తు కోసం అధ్యాపకులను శక్తివంతం చేయడం అనే ముఖ్య ఉద్దేశంతో 2024 ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు డీఈవో ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమ అధికారి ఏ.విజయశాంతి,సమాచార పౌర సంబంధాల శాఖ డీడీ డీ.నాగార్జున, జేఎన్టీయూ అధ్యాపకులు ,డీవైఈవోలు, ఎంఈవో లు,ఉపాధ్యాయ యూనియన్ల,ఇతరఅధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్.ఎం.ఇ లూథరన్ చర్చ్ వితరణ

రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్: ప్రకృతి బీభత్సంతో అతలాకుతమైన విజయవాడ నగర వరద బాధితులను ఆదుకోవాలంటూ రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభ్యర్థన మేరకు తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పిలుపునందుకొని స్థానిక ధవలేశ్వరంలోని నిక్కం మెమోరియల్ ఇమ్మానియేల్ లూథరన్ చర్చి ముందుకు వచ్చి సాయం అందించింది . గురువారం ఆ సంఘ ప్యారిస్ పాస్టర్ మరియు చైర్మన్ రెవరెండ్ అనిల్ కిరణ్ నేతృత్వంలో సుమారు 2వేల 7 వందలు ఆహార పొట్లాలను తయారుచేసి అందించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలోఉన్నవారిని ఆదుకోవడం గుడ్ సామరిటన్ బైబిల్‌కథ ద్వారా మనకు తెలియజేస్తుందని, అలాగే నిన్నువలెనీ పొరుగు వారిని ప్రేమించమని ఆజ్ఞకు లోబడి ఈవిపత్తు సమయంలో బాధితులకు అండగా నిలబడి కనీసం తాగునీరు కూడా కొన్నిచోట్ల ఇబ్బందిఅవుతున్న ఈ పరిస్థితుల్లో జిల్లా కలెక్టర్‌వారి పిలుపుతో తాము స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మహిళా సమాజం మరియు యువజన సమాజం వారి సహకారంతో ఇంకా సంఘంలోని చాలామంది స్వచ్ఛందంగా సాయం అందించడంతో తాను ఈ ఆహార పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. వెజిటేబుల్ బిర్యాని ప్యాకెట్లను తయారు చేయించి రెవెన్యూ వారు ఏర్పాటుచేసిన వాహనంలో విజయవాడ వరద బాధితులకు తరలించినట్లు చెప్పారు. అక్కడి వరద బాధితులు అందరూ త్వరగా కోలుకొని కోవాలని సాధారణ పరిస్థితులు నెలకొల్పబడాలని ప్రార్థనలు నిర్వహించారు. ఈకార్యక్రమానికి సహకరించిన కోశాధికారి జల్లూరి ప్రవీణ్ అడ్ హాక్ కమిటీ సభ్యులకు యువజన సమాజానికి మహిళా సమాజానికి సంఘ సభ్యులు అందరికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వీ.రోహిణి,బఠానీ జోషీభాయి ,రేగుళ్ల మణి,అరుణ, రజిని ,అమ్మాజీ ,ఇంజనీరు రాజబాబు,వాసంశెట్టి రాజేశ్వరరావు ,సరెళ్ళ రాజు,బీర బాబురావు, విప్పర్తి కుమార్ రఘు ,గిరి ,సుభాష్ కారిపల్లి, ప్రవీణ్, కమలాకర్, తదితరులు పాల్గొన్నారు

ఆటో యూనియన్ సభ్యులు బిజెపిలో చేరిక

సామర్లకోట,మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో రోజు రోజుకూ బీజేపీ ఎంతో బలపడుతుందని సామర్లకోట పట్టణ బీజేపీ అధ్యక్షులు కాటంరెడ్డి ఏడుకొండలు .నియోజకవర్గ ప్రోగ్రాంఇంచార్జ్‌గోరకపూడి చిన్నయ్య దొర పేర్కొన్నారు. గురువారం సామర్లకోట లక్ష్మీ గణపతి ఆటో యూనియన్ కు సంబంధించిన పలువురు బీజేపీలో చేరగా వారికి ఏడుకొండలు. చిన్నయ్య దొరలు పార్టీకండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గం లో పార్టీ సబ్యత్వ నమోదు వేగంగా జరుగుతుందని అలాగే.పెద్ద ఎత్తున చేరికలు కూడా జరుగుతున్నాయని అన్నారు.. కార్యక్రమంలో బీజేపీ నాయకులు.ఆటోయూనియన్ నాయకులు పాల్గొన్నారు.

జ్ఞాన కాంతులను వెలిగించే మహోన్నత మార్గదర్శి గురువు

-డాక్టర్ మానికిరెడ్డి సత్యనారాయణ-ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

-డాక్టర్ నాయుడుకు సర్ ఆర్థర్ కాటన్ అవార్డు-అధ్యాపకులకు రాధాకృష్ణ అవార్డు

కాకినాడ, మేజర్‌న్యూస్ : స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం మరియు శ్రీ మానికిరెడ్డి హెల్త్ కేర్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఈవిఎల్ నాయుడు తెలిపారు. భారత మాజీ రాష్ట్రపతి, ఎందరో గురువులకు మార్గదర్శి అయిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన, ప్రార్థన గీతంతో ప్రారంభమైన ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డాక్టర్ నాయుడు మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో కీలక భాగం అధ్యాపకులు దేనిని , విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే గురుతర బాధ్యత తీసుకున్న అధ్యాపకులందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రీ మానికిరెడ్డి హెల్త్ కేర్ ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ మానికిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిని మించిన వృత్తి మరొకటి లేదని, అజ్ఞానాన్ని రూపుమాపి జ్ఞాన కాంతులు వెలిగించే అధ్యాపక వృత్తి చాలా గొప్పదని అన్నారు. విద్యారంగంలో విశేష సేవలు అందిస్తున్న ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడుకు ఈ సందర్భంగా సర్ ఆర్థర్ కాటన్ అవార్డును అందించి సత్కరించారు. కెమిస్ట్రీ విభాగాధిపతి కే సురేష్ కుమార్ కు, కంప్యూటర్ సైన్స్ అధ్యాపకులు ఎం జానకి రామారావుకు ఉత్తమ అధ్యాపకులుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ అవార్డును అందజేశారు. సన్మాన గ్రహీతలు తమ ఆనందాన్ని వ్యక్తపరుస్తు ఆదిత్య యాజమాన్యానికి, డైరెక్టర్ నాయుడుకు, మానికిరెడ్డి సత్యనారాయణకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా అధ్యాపకులకు నిర్వహించిన ఆటల పోటీల విజేతలకు జ్ఞాపికలను అందించారు. ఈ సందర్భంగా ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అధ్యాపకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఇంచార్జ్ ఎన్‌మూర్తి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ తేజేశ్వరరావు మరియు గౌరీ ప్రియ, ప్లేస్మెంట్ కోఆర్డినేటర్ విఎస్ఎన్ కుమార్ మరియు అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రాథమిక దశ నుండే మంచి విద్యను అందించాలి

- గురువుల సత్కార సభలో ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం

రంపచోడవరం, మేజర్ న్యూస్ : ఏజెన్సీ ప్రాంతంలోని ఉపాధ్యాయులు (గురువులు) ఒకటో తరగతి దశ నుండే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం పేర్కొన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా (గురుపూజోత్సవం) గురువారం స్థానిక ఐటీడీఏ సమావేశం హాల్లో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల పంపిణీ కార్యక్రమానికి రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సింహాచలం ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణ ముందుగా ఉపాధ్యాయ వృత్తిని చాలా కష్టపడిఎంచుకోవడం జరిగిందని, ఆతర్వాత భారతదేశానికి రాష్ట్రపతిగా పనిచేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థుల చదువులపై మంచి పునాదులు వేయాలన్నారు. ప్రపంచంలో ఎన్ని టెక్నాలజీలు వచ్చినా ఉపాధ్యాయుల పాత్ర చాలా ముఖ్యమైందన్నారు. ఏజెన్సీ విద్యార్థులను రోల్ మోడల్‌గా తయారు చేయాలని ఉపాధ్యాయులను కోరారు. సిఆర్టీ లందరినీ రెన్యూవల్ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.డీఎస్సీకి గిరిజన అభ్యర్థులు ఎంపికయ్యే విధంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా మన ప్రభుత్వ పాఠశాలలు తయారు కావాలని ఆయన అన్నారు.

ఏజెన్సీలో గిరిజన సంక్షేమ పాఠశాలలో పనిచేయుచున్న ఉపాధ్యాయులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైనవారికి త్వరలో ప్రమోషన్లు ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో గిరిజన విద్యార్థులకు మంచి విద్య అందించి భవిష్యత్తుకు బాటలు వేయాలని అన్నారు. ఏజెన్సీలో విద్యార్థులకు క్వాలిటీ విద్యా అందించిన ప్రతి ఉపాధ్యాయుడు ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికకు పోటీపడి విద్యను అందించాలన్నారు. ఏజెన్సీలో ప్రతీ విద్యార్థి బాగా చదివే విధంగా పరిశీలించాలని ఆయన అన్నారు. అదేవిధంగా ఏజెన్సీ ఏడు మండలాల పరిధిలో ఒక్కొక్క మండలానికి ముగ్గురు ఉత్తమ ఉపాధ్యాయులు చొప్పున మొత్తం 21 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో ఏజెన్సీ డీఈవో వై.మల్లేశ్వరరావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు అవార్డులు తీసుకోవడంతోపాటు మరింత బాధ్యతగా పనిచేయాలని సూచించారు. అనంతరం ఎంపికైన ఉత్తమ ఉపాధ్యాయులకు సాలువాలు కప్పి మెమెంటోలు,సర్టిఫికెట్లు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సింహాచలం చేతులు మీదుగా అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు రామకృష్ణ, పి. బాలు దొర, తాతబ్బాయి, టి. మల్లేశ్వరరావు, శ్రీనివాసరావు, ఎం.వి.వి. సత్యనారాయణ, సూరారెడ్డి, అసిస్టెంట్ గిరిజన సంక్షేమశాఖ అధికారులు రామతులసి, కృష్ణమోహన్, ఉత్తమ ఉపాధ్యాయులు బి.సాయిబాబా, టి.బొజ్జయ్య ,శ్రీరాములు, పి.బాలురెడ్డి, డి.శాంతి మతి, యన్ యస్. ప్రకాష్, కె. రామారావు, బి.చంద్రకళ, ప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ అర్చన, రమణి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ధన్వంతరి, వరాహ జయంతి పూజలు

కాకినాడ, మేజర్‌న్యూస్ : ధన్వంతరి మరియు శ్రీవరాహ జయంతి సందర్భంగా స్థానిక గోడారిగుంటలో వేంచేసి వున్న శ్రీరమాసహిత సత్యదేవ, దాసాంజనేయ స్వామివార్ల మందిరం లో గురువారం ఉదయం విశేష పూజలను మాధ్వ పురోహితులు యాతగిరి మధ్వేష్ ఆధ్వర్యంలో భక్తుల సహకారంతో జరిగాయి. తొలుత భూవరాహ పంచలోహ విగ్రహానికి మరియు దాసాంజనేయ స్వామి వార్లకు మధు అభిషేకంసుమారు రెండు గంటల పాటు నిర్వహించారు. అనంతరం ధన్వంతరి,వరాహ మూర్తులకు డా. పరశురామ్ చే పుష్పాలకరణ జరిగింది. భక్తులను ఉద్దేశించి మాధ్వపురోహితులు యాతగిరి మధ్వేష్ మాట్లాడుతూ ఉత్తరాధి మఠాధీశులు శ్రీసత్యాత్మర్థ స్వామిజీ ఆధ్వర్యంలో ధన్వంతరీ అద్భుతమైన ఎనిమిది అడుగుల భారీ విగ్రహాన్ని మైసూర్ ఉత్తరాధిమఠంలో ప్రతిష్టించి దేశానికి మహోపకారాన్నిచేసారని చెప్పారు.కోవిడ్‌సమయంలో దేశంలో వున్న పండితులు, మాధ్వగ్రహస్తులు అందరిచేత ధన్వంతరీ జపాన్ని చేయించడమే కాకలక్ష్మీనరసింహాస్వామి మంత్ర జపాన్నికూడా చేయించడం వల్ల అనారోగ్యబారి నుండి మనందరిని స్వామిజీ రక్షించారని గుర్తుచేసారు. సమాజంలో వున్న ప్రతీఒక్కరూ అరోగ్యంగా వుండాలన్న ఆశయంతో స్వామిజీ ఎంతో శ్రమతీసుకుని జపాలు, హోమాలు, అభిషేకాలు నిర్వహిచారని చెప్పారు. నేడు మనమందరమూ జీవించి వున్నామంటే భగవంతుని కృపను మనందరికీ ఆశీర్వదరూపంలో అందించారని మధ్వేష్ వివరించారు. స్వామిజీ ఆదేసానుసారం నిత్యమూ పూజాదికార్యక్రమాలను నిర్వహిస్తూ అందరి యోగక్షేమాలను కోరడమేనని చెప్పారు.

విద్యార్థి జీవితాన్ని మలిచేది గురువే

కాకినాడ, మేజర్‌న్యూస్ : స్థానిక సాంబమూర్తినగర్‌లో గల ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ డా॥సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ మరియు పి.జి కళాశాలల అకడమిక్ డైరక్టర్ డా॥ బి.యి.వి.ఎల్. నాయుడు స్పందిస్తూ విద్యార్థి దశ కీలకమైనదని,ఈదశలో విద్యార్థి జీవితాన్ని మలుచుకునే విధానంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తారని పేర్కొన్నారు. డా॥సర్వేపల్లి రాధాకృష్ణన్ భారతదేశపు రెండవ రాష్ట్రపతి మరియు ఉన్నత విద్యా సంస్కరణలు ప్రవేశ పెట్టాలన్న లక్ష్యంలోప్రభుత్వంఏర్పాటుచేసినకమిటీకి అధ్యక్షత వహించి ఎన్నో సంస్కరణలు చేపట్టారు.అటువంటి మహానీయుడి పుట్టినరోజును ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటామని పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ స్పందిస్తూ ఉపాధ్యాయుడు ఒక నిరంతర విద్యార్థి అని,తన జ్ఞానాన్ని విద్యార్థులకు అందిస్తూ విద్యార్థి జీవితానికి బంగారు బాటలు వేసే ఒక మార్గదర్శకుడని పేర్కొన్నారు. ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.నాగశ్రీకాంత్ మాట్లాడుతూ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా కళాశాలలో వేడుకలు నిర్వహించి అందరికీ బాధ్యత ఉండాలని తెలుపుతున్న కళాశాల ఎన్ఎస్ఎస్ బృందాన్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ సురేఖ దేవి, కె.నవ్య, ఫిజికల్ డైరెక్టర్ ఎన్.సత్యవతి, ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు, మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

అన్నవరప్పాడు జన సైనికుల ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ

పెరవలి, మేజర్ న్యూస్ : పర్యావరణ పరిరక్షణకై మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ చేయాలని నిశ్చయించుకుని అన్నవరప్పాడు గ్రామంలో ఇంటింటికి తిరిగి మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ చేస్తున్నామని అన్నవరప్పాడు జనసేన అధ్యక్షుడు పి.సూర్య నాగేశ్వరరావు అన్నారు. సెప్టెంబర్ 5వ తేదీ గురువారం తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం అన్నవరప్పాడు గ్రామంలో జన సైనికులు తో కలిసి గ్రామంలోని జనసేన టిడిపి బిజెపి పార్టీలకు చెందిన నాయకులు ఇంటింటికి తిరిగి మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ చేశారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ రంగురంగులతో చేసిన వినాయక ప్రతిమల వల్ల జల కాలుష్యం వాతావరణ కాలుష్యం పెరుగుతుందని పర్యావరణ పరిరక్షణ కోసం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సూచనల మేరకు తామీ కార్యక్రమం చేపట్టామని జనసేన నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన అన్నవరప్పాడు పార్టీ అధ్యక్షులు పొప్పుప్పు సూర్య నాగేశ్వరావుతో పాటుఎంపీటీసీ ఆకుల అనంతలక్ష్మి సుబ్బారాయుడు, పోప్పుప్పు నాగేశ్వరరావు, రంగినీడికట్లయ్య, కర్రి చిన్న, రాయుడు అయ్యప్ప, పొప్పుప్పు శ్రీనివాస్,గొల్లపల్లి శివప్రసాద్, జానకి రామయ్య తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ రిటైర్డ్ టీచర్లకు సన్మానం

కాకినాడ,మేజర్న్యూస్ :టీచర్స్‌డే సందర్భంగా ఎపి స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోషియేషన్ గాంధీ పార్కులో కాకినాడ రూరల్ శాసన సభ్యులు పంతం నానాజీ సీనియర్ రిటైర్డ్ టీచర్లను సన్మానించారు. అధ్యక్షులు ఎం.వి.వి.స్వామి, అసోసియేట్ అధ్యక్షులు నారాయణరావు, జనరల్ శక్రటరీ ఎస్.ఎం.రామారావు, సెక్రటరీలు జి.వి. చలపతి రావు, కె.పి.జగదీశ్వరరావు, ట్రెజరర్ నాగరాజు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

సెయింట్ ప్యాట్రిక్స్ అకాడమీలో ఘనంగా గురుపూజోత్సవం

రావులపాలెం, మేజర్ న్యూస్ : సెయింట్ ప్యాట్రిక్స్ అకాడమీలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు అకాడమీ ప్రిన్సిపాల్ రెవరెండ్ బ్రదర్ మను మాథ్యూ అధ్యక్షతన ఎంతో ఘనంగా జరిగాయి. అకాడమీ ప్రిన్సిపాల్ రెవరెండ్ బ్రదర్ మను మాథ్యూ మాట్లాడుతూ విద్యార్థులను ఉన్నత వ్యక్తులుగా తీర్చిదిద్దగల వ్యక్తి ఒక్క ఉపాధ్యాయుడు మాత్రమేనని అన్నారు.ప్రతిఉపాధ్యాయుడు కూడా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్‌ని ఆదర్శంగా తీసుకుని విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని కోరారు.అకాడమీ కమ్యూనిటీ లీడర్ రెవరెండ్ బ్రదర్ ఫెలెక్స్‌అరుణ్ మాట్లాడుతూ ఉపాధ్యాయుడు సమాజంలో ఎటువంటి ఉన్నత వ్యక్తినైనా తయారు చేయగలడు కానీ ఎంత ఉన్నత వ్యక్తి అయినా ఒక ఉపాధ్యాయుడిని తయారు చేయలేడు కాబట్టి ఉపాధ్యాయులైన మీరు విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని కోరారు.

విద్యార్థులు ఉపాధ్యాయులను పూలమాలలతో ఎంతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అకాడమీ కోఆర్డినేటర్లు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం ఉపాధ్యాయులకు ఆటల పోటీలు నిర్వహించారు.

భారతీయ సంస్కృతిలో విద్య నేర్పించిన గురువులది ప్రథమ స్థానం

-సమాజంలో ప్రతి ఒక్కరి విజయం వెనుక వారిని తీర్చిదిద్దిన మహోన్నతమైన వ్యక్తి టీచర్

-70 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు

-జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి

రాజమహేంద్రవరం,మేజర్న్యూస్ : భారతీయ సంస్కృతిలో గురువు స్థానం ఎంతో విశిష్టమైనది, గౌరవప్రదమైనదని, ప్రతి ఒక్కరి విజయం వెనుక వారిని తీర్చిదిద్దిన మహోన్నతమైన వ్యక్తి గురువు అని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి పేర్కొన్నారు. గురువారం స్థానిక శ్రీ వెంకటేశ్వర ఆనం కళా కేంద్రంలో నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ముఖ్యఅతిథిగాపాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో అనపర్తి శాసనసభ్యులురామకృష్ణారెడ్డి, అడిషనల్ ఎస్పీ ఏవి సుబ్బారావు, డీఈవో ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో గురువు స్థానం ఎంతో విశిష్టమైనది, గౌరవప్రదమైనదని ప్రతివిద్యార్థి విజయం వెనుక ఉపాధ్యాయుల ప్రభావం ఎక్కువ ఉంటుందన్నారు. జిల్లా కలెక్టర్ కూతురైనా ఉపాధ్యాయులు చెప్పిందే పిల్లలు వింటారని అన్నారు. వ్యక్తి వ్యక్తిత్వాన్ని రూపొందించేవాడే టీచర్ అన్నారు. పిల్లల భవిష్యత్తును ముందుగా గుర్తించే వారు ఉపాధ్యాయులు మాత్రమే అన్నారు. విద్యార్థులు విద్యాభ్యాస సమయంలో క్రమశిక్షణతో కూడిన ఇచ్చిన అభ్యసిస్తూలక్ష్యాలను చేరుకోవాలన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యతను వెలికి తీసి వారిని ప్రతిభావంతులుగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. చరిత్ర, ఇతిహాసాల్లో కూడా ప్రతి వ్యక్తి విజయం వెనుకవారిని ప్రేరేపించిన గురువుల ప్రధాన పాత్ర ఉంటుందని వారితోపాటువారి గురువులను కూడా మనం గుర్తు చేసుకోవడం జరుగుతుందన్నారు.ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో గురువులది ఉన్నత స్థానం అన్నారు. విద్యార్థుల్లో ఉత్తమ భావాలను పెంపొం దిస్తున్న గురువులను గౌరవించుకునే సంస్కృతి మన దేశం లోనే ఉందన్నారు. సమాజంలో గురువులది ఉన్నతస్థానం అన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.అడిషనల్ ఎస్.పి సుబ్బరాజు మాట్లాడుతూ టీచర్.ఈమూడుఅక్షరాల పేర్లు ఎప్పటికీ మరచిపోలేమని, అప్పట్లో ఉపాధ్యాయుల మెప్పు పొందాలని, వారిమోములో చిరునవ్వు చూడాలనే తపనతో పోటీ పడి చదివేవాళ్ళమని తన బాల్యాన్ని గుర్తు చేసుకున్నారు. సమగ్ర శిక్షా అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఎస్.సుభాషిణి మాట్లాడుతూ తాను కూడా ఉపాధ్యాయిని గా పనిచేసి 2007లో గ్రూపు 1అధికారిగా జిల్లాలో పని చేయడం జరిగిందని, ఈ హోదాలో ఉన్నాతాను చదువుకున్న ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులే ఇంకా గుర్తుంటారని, అదే ఉపాధ్యాయుని గొప్పదనం అన్నారు. ప్రభుత్వం తొలిప్రాధాన్యత విద్యకే ఇస్తుందని, ఉపాధ్యాయులు అందరూ విద్యార్థుల్లో అభ్యసన ఫలితాలు మెరుగుపడేలా కృషిచేయాలన్నారు. జిల్లా విద్యా శాఖ అధికారి కె.వాసుదేవరావు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి నుండి భారత దేశ అత్యున్నత రాష్ట్రపతి పదవిని అలంకరించిన భారత రత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారు ఆదర్శనీయులని అన్నారు. ఎవరు ఎంత ఎదిగినా..తానుఆస్థితికి చేరినగురువునే తలుచుకుంటాడు.. కనుక సమాజంలో గురువు స్థితి అత్యున్నత మైనదని అన్నారు. సమాజంలో వ్యక్తులను ప్రభావితం చేసే వృత్తి ఉపాధ్యాయ వృత్తే అని.. ఈ రోజుఅవార్డు అందుకుంటున్న ఉపాధ్యాయులు అందరికీ శుభాకాంక్షలు అన్నారు. గురుపూజోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఈ సందర్భంగా 70 మందికి వివిధ కేటగరీ లలోని ఉపాధ్యాయులకు అవార్డులు అందజేశారు.ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ ఎడిలు వి.వెంకట్రాజు, ఎ.ఛాయా దేవి, డివైఈవో నారాయణ, అర్బన్ రేంజ్ డిఐబి దిలీప్‌కుమార్, రూరల్ ఎంఈవో తులసిదాస్,సమగ్ర శిక్షా ఎఎంవో గౌరీశంకర్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీలకు వరద సహాయం అభినందనీయం

కాకినాడ,మేజర్న్యూస్ : రాష్ట్రంలో వరద బారిన పడిన 400 పంచాయతీలకు ఒక్కొక్క దానికి లక్ష రూపాయలు చొప్పున మొత్తం నాలుగు కోట్లు విరాళాన్ని ప్రకటించిన ఉపముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ అభినందనీయులని మాజీ సర్పంచ్ అడబాల రత్నప్రసాద్‌పేర్కొన్నారు. రమణయ్యపేటలో జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీలలో కనీసం బ్లీచింగ్ కొనడానికి కూడా నిధులు లేవని గమనించి ఒక బాధ్యతాయుతమైన మంత్రిగా తన సొంత నిధులునాలుగుకోట్లు పంచాయతీలకు అందించడం హర్షనీయమని అన్నారు. ఇంతవరకు దేశంలోఏ రాష్ట్రంలో కూడా పంచాయతీలకు సొంత నిధులు ఇచ్చిన మంత్రిని మనం చూడలేదని అన్నారు. ఎవరైనా సహాయం ప్రకటిస్తే వరద బాధితులకు ఇస్తారు గానీ ఒక్క పవన్ కళ్యాణ్ మాత్రం పంచాయతీలకు విరాళం ప్రకటించారని అన్నారు. ఆయన స్ఫూర్తితో పంచాయతీరాజ్‌శాఖ ఉద్యోగస్తులు కూడా 14 కోట్ల 86 లక్షలు విరాళాలను ప్రకటించడం పవన్ కళ్యాణ్ నిబద్ధతకునిదర్శనమనిఅన్నారు.ఈనిధులతో పంచాయతీలలో బ్లీచింగ్ చల్లడం, సిబ్బందిని నియమించి రోడ్లు, డ్రైలలో పేరుకుపోయిన చెత్తనుతొలగించేఅవకాశంపంచాయతీలు లభించింది అని అన్నారు. దీని వలన ఆయా గ్రామాలలో ఆరోగ్య పరిస్థితులు నెలకొంటాయని అన్నారు. అదేవిధంగా ఉభయ తెలుగు రాష్ట్రాలైన ఆంధ్ర, తెలంగాణకు ఒక్కొక్క కోటి రూపాయలు చొప్పున పవన్ కళ్యాణ్ విరాళంగా ప్రకటించారని అన్నారు. దీంతో ఆయన ఆరు కోట్ల రూపాయలు తన సొంత నిధులు విరాళంగా ప్రకటించారని అడబాల తెలిపారు.

గురువులు సమాజ నిర్దేశకులు

కాకినాడ,మేజర్న్యూస్ ప్రతినిధి : గురువులు భవిష్యత్తు నిర్దేశకులని, భావిభారత పౌరులకు వారే మార్గదర్శకులని తెలుగుదేశం రాష్ట్ర ఆరోగ్య విభాగ కార్యనిర్వాహక కార్యదర్శి, అలయన్స్ అంతర్జాతీయ కమిటీ చైర్మన్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. కరప మండలం నడకుదురు హైస్కూల్‌లో అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ స్వాతి హెల్పింగ్ హాండ్స్ అధ్యక్షులు పెంకే గోవిందరాజులు, అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ శ్రీ పద్మా రామ్ క్లబ్ అధ్యక్షులు పెంకే శివ ఆధ్వర్యంలో గురుపూజోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అలయన్స్ 106 గవర్నర్ ఆలై వనం శ్రీనివాసరావు, అలై డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు విశిష్ట అతిథిగా విచ్చేశారు. మొదటిగా దివంగత రాష్ట్రపతి సర్వేపల్లి సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. డాక్టర్ చప్పిడి మాట్లాడుతూ తల్లిదండ్రులు పెంచి పోషిస్తే గురువులు విద్యావంతులుగా చేసి మంచి నడవడిక నేర్పించి దిశా నిర్దేశం చేసేవారు అన్నారు. గవర్నర్ వనం శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎప్పుడూ ఉపాధ్యాయులని గౌరవించాలని,వారినుంచి సంస్కృతి సంప్రదాయాలునేర్చుకుని భవిష్యత్‌తరాలకి ఉపయోగపడేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలియజేశారు. స్కూలు ప్రధాన ఉపాధ్యాయులు కె.మురళి బాబు,కరీముద్దీన్, డివిఎస్ లక్ష్మి కుమారి, రాజసింహవర్మ,పుష్పలత,కే.దుర్గారావులను సత్కరించారు. కార్యదర్శి వీరభద్రరావు.స్వాతి, అహల్య, సత్యవేణి, రాజగోపా లరావు లక్ష్మణ్‌స్వామి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గణేష్ నిమజ్జనం విజయవంతం చేయాలి

- ఆర్డీవో ఇట్ల కిషోర్

కాకినాడ,మేజర్న్యూస్ : ఈ నెల 7న జరిగే వినాయక చవితి కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆర్డీవో ఇట్ల కిషోర్ కోరారు. కాకినాడ డివిజన్‌లో వినాయక చవితి, గణేష్ నిమజ్జనము నిమిత్తం వివిధ శాఖల ద్వారా చేపట్టబోవు ఏర్పాట్లపై గురువారం కాకినాడ రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్డీవో ఇట్ల కిషోర్ వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. వినాయక చవితి, నిమజ్జనం ఏర్పాట్లు, భద్రతాపరముగా తీసుకొనవలసిన చర్యలపై ఈసమావేశంలో చర్చించారు.కాకినాడ రెవిన్యూ డివిజినల్ అధికారి ఇట్ల కిషోర్ మాట్లాడుతూ ముఖ్యముగా కాకినాడ డివిజన్ లో, కాకినాడ పట్టణం జగన్నాధపురం వద్ద, కాకినాడ రూరల్ సూర్యారావుపేటలో ప్రతి ఏటా పెద్ద ఎత్తున గణేష్ నిమజ్జన ఉత్సవము జరుగుచున్నందున సంబంధిత శాఖల అధికారులు పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయాలన్నారు. ముఖ్యముగా తాగు నీరు, విద్యుత్, పారిశుద్యం ఏర్పాట్లును సంబంధిత మున్సిఫల్ మరియు పంచాయితీ అధికారులు ఏర్పాట్లు చేయాలని ఆయన తెలిపారు. నిమజ్జనానికి అవసరమైన భారీ క్రేన్లు పోర్టు డిపార్టుమెంటు ఏర్పాట్లు చేయాలని అదేవిధముగా భద్రతా పరంగా భారీకేడ్లను రోడ్లు భవనములశాఖఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ముఖ్యముగా ప్రతియేట విగ్రహాల ఏర్పాట్లు పెరుగుచున్నందున భద్రతా పరంగా పోలీసు శాఖ వారికి సమాచారము తెలియజేయాలని ఉత్సవ కమీటిలకు ఆర్డీవో సూచించినారు. అదేవిధముగా ఏ విధమైన అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిమజ్జన ప్రదేశములలో గజ ఈతగాళ్ళను ఏర్పాటు చేయవసినదిగా మత్సశాఖ అధికారులను ఆదేశించారు. గణేశ ఉత్సవ కార్యక్రమాలు, నిమజ్జన కార్యక్రమములను సంబంధిత శాఖల అధికారులతో సమన్వయంతో పనిచేసి గణేశ ఉత్సవాలు విజయవంతానికి కృషి చేయాలని ఆయన తెలిపారు. ఈ సమావేశములో కాకినాడ డిప్యూటి సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు రఘువీర్ విష్ణు మాట్లాడుతూ నిర్దేశించిన ప్రాంతములో మాత్రమే నిమిజ్జన కార్యక్రమము నిర్వహించాలని గణేశ ఉత్సవ సమితికి సూచించారు. తద్వారా ఏ విధమైన ప్రమాదములు జరుగుటకు అవకాశము ఉండదని ఆయన అన్నారు. సమావేశములో ఆర్డీవో కార్యాలయ పరిపాలన అధికారి పీ.త్రినాథ్ రావు, కాకినాడ మున్సిపల్ కార్పోరేషన్ డి.ఇ. మాధవి, నగర గణేష్ ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు దూసర్లపూడి రమణరాజు, దువ్వూరి సుబ్రహ్మణ్యం, జిల్లా బీజేపి అధ్యక్షులు ఎనిమిరెడ్డి మాలకొండయ్య, మునిసిపల్, పంచాయితీ, అబ్కారి, అగ్నిమాపక శాఖ, వైద్యఆరోగ్య శాఖ, పోర్టు, మరియు మత్స్య శాఖ, విద్యుత్ శాఖ అధికారులు, రోడ్లు భవనములు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కాకినాడ ముంపు నివారణకు ముందస్తు సమీక్ష చేపట్టాలి

- ఉప్పుటేరు పిడబ్ల్యూడి కెనాల్ చీడీలపోర ప్రక్షాళన చేపట్టాలి - పౌర సంక్షేమ సంఘం

కాకినాడ,మేజర్న్యూస్ : ఎగువ గోదావరి నుండి వరదలు ఎదురైతే నవంబర్ డిసెంబర్ నెలల్లో కాకినాడ సిటీ రూరల్ విలీన గ్రామాలు తీవ్రముంపుకు గుర య్యే ప్రమాదం వుందని పౌర సంక్షేమ సంఘం పేర్కొంది. స్మార్ట్ సిటీ నిధులు రూ.వేల కోట్లు ఖర్చు చేసి అభివృద్ధి చేసినప్పటికీ ముంపు సమస్య తీరలేదన్నారు. కార్పోరేషన్ రెవిన్యూజలవనరుల పంచాయతీ శాఖలఅధి కారులతో సమీక్ష చేపట్టాలన్నా రు.35 కి.మీ విస్తీర్ణం గల నగరంలో 10 మేజర్ డ్రైన్లు ఉండగా 600 వరకు యాన్సిలరీ డ్రెయిన్లు వున్నప్పటికీ మురుగు పారుదలకు తగిన అనుసంధానం లేదన్నారు. ఇంద్రపాలెం నుండి ఉప్పుటేరుకు కలిసే సామర్లకోట జాతీయ రహదారి కెనాల్స్ రెండు వైపులా పూర్తిగా ఆక్రమణలతో 40శాతం పూడుకు పోయాయన్నారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా భారీ మేడలైను వంతెన, రియల్ ఎస్టేట్ వంతెనలు నిర్మాణం జరుగాయన్నారు. బ్రహ్మంగారి మఠం వద్ద పిండాలు కలిపే ప్రదేశంలో అనాచార వ్యవహారంగా చేపట్టి ఉప్పుటేరు కప్పెట్టి నిమజ్జనాలు చేయించడం జరుగుతున్నదన్నారు. సామర్లకోట రైల్వే గేటు నుండి కాకినాడ ఏటిమొగ ఎర్ర రోడ్ వరకు వున్న ఉప్పు టేరు కెనాల్ ను ప్రక్షాళ న చేయాలన్నారు. తి మ్మాపురం నుండి కాకినాడ మీదుగా వున్న ఏలేరు డ్రైనేజీ కాలువను రియల్ ఎస్టేట్ మాఫీయా ప్రభుత్వ అనుమతులు లేని వంతెనలు నిర్మించి కెనాల్ గట్లు ఆక్రమించిన కారణంగా వరద ముంపు ఎగబడితే కాకినాడ దక్షిణం వైపు తీవ్ర ముంపు ఏర్పడుతుందన్నారు. పిడబ్ల్యూడి చీడీలపోర రేచర్లపేట టు పోర్ట్ రైల్వే మేజర్ డ్రైన్ రైల్వే క్రాస్ కల్వర్టుల వెడల్పు చేపట్టే పునరుద్ధరణ పనులు ఆర్ అండ్ బి క్రాస్ కల్వర్టుల పునఃనిర్మా ణం చేపట్టాల్సి వుందన్నారు. గడచిన 2016 నుండి పదిమంది కమీషనర్లు మారినా నగర ముంపు నివారణకు యాక్షన్ ప్లాన్ చేపట్టలేదన్నారు. హైదారాబాద్, విజయవాడ వంటి నగరాల్లో ఎదురవుతున్న వరద ముంపు ఇబ్బందులు గ్రహించి ఇప్పటికైనా ముందస్తు ప్రణాళికకు సమీక్ష చేపట్టాలని పౌర సంఘం కన్వీనర్, సామాజికవేత్త దూసర్లపూడి రమణరాజు కోరారు.

యనిమేటర్ల తొలగింపులను కూటమి పెద్దలు అడ్డుకోవాలి

- లేదంటే ఉద్యమిస్తాం - 9వ తేది నుండి నిరవధిక రిలే నిరాహారదీక్షలు

- 6 నెలల బకాయి వేతనాలకై డిమాండ్

కాకినాడ, మేజర్న్యూస్ : వివోఏ (యానిమేటర్ల) తొలగింపులు ఆపాలనికోరుతూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కాకినాడ కలెక్టరేట్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ఏపీ వెలుగు వివోఏ ఉద్యోగుల సంఘం ధర్నా అనంతరం ర్యాలీ నిర్వహించారు. కలక్టర్ షాన్మోహన్ సాగిలి గారికి వినతిపత్రం అందించారు. ఈ ధర్నాని ఉద్దేశిస్తూ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, కోశాధికారి మాలకారమణ,వివోఏసంఘంజిల్లా అధ్యక్షురాలు గంగా భవాని, కార్యదర్శి ఈశ్వరిభాయి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత యనిమేటర్లపై తుని, ప్రతిపాడు, జగ్గంపేట నియోజకవర్గాల్లో రాజకీయ వేధింపులు పెరిగి తొలగింపులకు పాల్పడుతున్నారన్నారు. సెర్ప్, డి.ఆర్.డి.ఏ అధికారులు కనీసం పద్ధతులు పాటించకుండా తొలగిస్తుంటే చేష్టలుడిగి చూస్తున్నారు తప్పితే కూటమి నేతల అక్రమాలకు అడ్డు చెప్పే ధైర్యం చేయడంలేదని విమర్శించారు.

తొండంగి ఏపీఎం రాజకీయ అవతారం ఎత్తి నేరుగా యనిమేటర్లను రావద్దని, రికార్డులు అప్పగించాలని హుకుం జరిచేస్తూ కూటమి నేతలు ఇచ్చే ఆదేశాలకు యనిమేటర్ల జీవితాలను బలిచేస్తున్నారని, అంతగా రాజకీయాలపై మక్కువ ఉంటే ఉద్యోగం మానేసి కూటమిలో చేరాలని సలహాఇచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుని కలిసిన సందర్భంలో తొలగింపులకు మా ప్రభుత్వం వ్యతిరేకమని, ఎవరిని తొలగించమని చెప్తుంటే, క్రిందిస్తాయి కూటమి నాయకులు ముఖ్యమంత్రి ఆదేశాలను సైతం పట్టించుకోకుండా ప్రజలలో వ్యతిరేకతకు కారణవుతున్నారని, తక్షణం చోటా నాయకుల ఆగడాలు అరికట్టకుంటే ఉద్యమించాల్సి ఉంటుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రమళ్ల పద్మ సంఘీభావం తెలియజేసారు. వివోఏ సంఘం జిల్లా కోశాధికారి గండి మేరీ,బి.సత్య,ఎం.రమణమ్మ,బి.కరుణ, సిహెచ్. నీలకుమారి, డి.నాగమణి, జి.అరుణ, కె.పద్మ, ఎం.జయశ్రీ, పి.వెంకటలక్ష్మి, వి.దుర్గా భవాని, వై.లక్ష్మీ, రాణి తదితరులు పాల్గొన్నారు.

మట్టి గణపతికే పూజ చేద్దాం..

పర్యావరణాన్ని కాపాడుకుందాం- డా.అడ్డాల

కాకినాడ,మేజర్న్యూస్ : స్థానిక రమణయ్యపేటలో కాకినాడ ఐడిఎ మరియు అడబాల ట్రస్ట్ ఆధ్వర్యాన ప్రజలందరికీ మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేసారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఐడిఎ కన్వీనర్ డా. అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ సాధారణంగా హిందువుల పండుగలన్నీ ప్రకృతికి అనుగుణంగా ఉండేవే అని, వినాయక చవితి పండుగ అందరూ ఆనందంగా కోలాహలంగా జరుపుకునే పండుగ అని, ఈ పండుగకు ప్రతి ఒక్కరు చిన్నదో పెద్దదో వినాయక ప్రతిమను ఇంటికి తెచ్చుకుని పూజించి అనంతరం నిమజ్జనం చేయడం ఆనవాయితీ అని, ప్రకృతి ప్రేమికులు ప్రతి ఏటా చేసే నినాదం 'మట్టి గణపతిని పూజిద్దాం.. .పర్యావరణాన్ని కాపాడుకుందాం' అన్నారు. నిజానికి ప్రతి ఒక్కరూ ఇలా మట్టి గణపతిని పూజిస్తే పర్యావరణానికి ఎంతో మేలు చేసినట్లే, ప్లాస్టర్ ఆఫ్ పారిస్, కృత్రిమ రంగులు వాడిన వినాయకులను పూజించి అటు తర్వాత వాటిని నిమజ్జనం చేయడం వల్ల నీరు కలుషితమై పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుంది. నీటి కాలుష్యానికి కారణమయ్యే అనేక రకాల కృతిమ రంగులు, కెమికల్స్ వీటిలో ఉంటాయి,ఎంత భక్తిగా దేవుని పూజిస్తున్నామో ముఖ్యం గానీ, ఎంత ఆడంబరంగా చేస్తున్నామన్నది ముఖ్యం కాదు అని, ప్రకృతిని దైవంగా భావిస్తూ మట్టి గణపతి పూజిద్దాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో డా.నాగేంద్ర, డా. సిరాజ్,అడబాల రత్న ప్రసాద్, నిమ్మకాయల వెంకటేశ్వరరావు, మహిళలు పాల్గొన్నారు.

ఘనంగా లయన్స్ రాజమండ్రి క్లబ్‌చే 43 మంది టీచర్స్‌కు సత్కారాలు

రాజమండ్రి,మేజర్న్యూస్ : రాజమహెంద్రవరం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎస్.బి.మోటార్స్ మరియు వైభవ్ జూవెలరీ సంయుక్తాధ్వర్యంలో ఉపాధ్యాయుల దినోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ధవళేశ్వరం జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం సాయంత్రం క్లబ్‌అధ్యక్షులు మద్దుల శ్రీరామగుప్త అధ్యక్షతన టీచర్స్‌ని సత్కరించారు. ముఖ్యఅతిథిగా రీజియన్ చైర్ పర్సన్ ఎమ్.వాణిశ్రీ, కీనోట్‌స్పీకర్‌గా పిడిజి గ్రంధి వెంకటేశ్వరరావు, ప్రత్యేక అతిథులుగా ఐ.డి.కె.ప్రసన్న, జోన్ చైర్‌పర్సన్ ఎ.వి.ఎస్. సత్యనారాయణ (బాబుశ్రీ), గౌరవ అతిథులుగా ఎస్.బి.మోటార్స్ మేనేజింగ్ డైరక్టర్ మట్టపల్లి రామ్‌కుమార్, వైభవ్ జూవెలర్స్ బ్రాంచ్ మేనేజర్ సోమరాతి గంగాధర్ పాల్గొని ప్రసంగించగా జి.ఎల్. వసంత కుమారి ప్రాజెక్టు చైర్మన్‌గా వ్యవహరించారు. ఆహ్వానితులకు కార్యదర్శి కుమారస్వామి స్వాగతం పలుకగా కోశాధికారి, రాఘవరావు పర్యవేక్షించారు.కీనోట్ స్పీకర్‌లయన్‌గ్రంధి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణ రాజమండ్రిలో ఉద్యోగం చేశారని ఆయన వంద శాతం వృత్తికి న్యాయం చేయటం వల్ల ఆయన జీవిత కాలంలో రిటైర్ అయినప్పుడు విద్యార్థులు ఎంతో క్రమశిక్షణతో వారిని రథంలో కూర్చోబెట్టి వారి ఇంటికి చేర్చారని ఆరోజుల్లో ఆ విధమైన సత్కారం ఎవరు మర్చిపోలేరన్నారు. అదే విధంగా ప్రతి ఉపాధ్యాయులు కూడా వారు సబ్జెక్టు చక్కగా భోదిస్తూ విద్యార్థుల యొక్క భవిష్యత్తుకి పూల బాట చెయ్యాలని కోరారు. ధవళేశ్వరం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఐ.డి.కె.వి.ప్రసన్నకుమారి, వి.అశ్వద్ధనారాయణ, నెరెల్ల జయశ్రీ, డా.నల్లమిల్లి ఉదయభాస్కర్, ఎ.వి.ఎస్.సత్యనారాయణ బాబు, డి.అన్నపూర్ణ,సుజాత,డా.నల్లమిల్లిఅమ్మిరాజు, ఎన్.ఎస్.కె. చక్రవర్తి, చెన్నా ఉదయ్ శంకర్‌లతో పాటు పాఠశాల టీచర్స్ మొత్తం 43 మంది టీచర్స్‌ని సత్కరించారు.

చవితి పత్రి నిమజ్జనానికి ప్లాస్టిక్ కవర్లు వాడవద్దు

- పర్యావరణాన్ని పరిరక్షించాలి..జల కాలుష్యాన్ని నివారించాలి

- నగర గణేశ ఉత్సవ సమితి

కాకినాడ,మేజర్న్యూస్ : ఇండ్లల్లో జరుపుకునే చవితి పండుగ పూజా పత్రిని గంగలో కలిపే క్రమంలో ప్లాస్టిక్ కవర్లు వాడవద్దని నగర గణేశ ఉత్సవ సమితి కోరింది. ప్లాస్టిక్ కవర్ల వలన పర్యావరణానికి నీటి కాలుష్యానికి హానికరం అవుతుందన్నారు. కాగితం, గుడ్డ, గోనె సంచులు వినియోగించాలన్నారు. ఉప్పుటేరు కాలువల్లో లక్షలాది ప్లాస్టిక్ కవర్లలో పూజా పత్రులు విసిరివేయడం వలన సహజంగా జరు గుతున్న అనర్థం తెలియకుండానే పర్యావరణానికి హానికరం అవుతున్నదన్నారు. పీపుల్స్ వరల్డ్ కమీషన్ ఆన్ డ్రాఫ్ట్ అండ్ ఫుడ్, ఆల్ ఈజ్ వెల్, ఆదిగురు యోగా పీఠం వంటి సంస్థలు; పద్మశ్రీ డాక్టర్ సంకరాత్రి చంద్రశేఖర్, జెఎన్‌టియు ఛాన్సలర్ ప్రొఫెసర్ కెవిఎస్‌జి మురళీకృష్ణ, ప్రెసింగి ఆదినారాయణ, ఎన్.కిషోర్ కుమార్, ఏపీజేవిను, సచ్చిదానంద యోగి వంటి ప్రముఖ పర్యావరణవేత్తలు ప్రకృతిలో జీవవైవిధ్యం కోసం చేస్తున్న కృషిలో భాగంగా ప్రతి గణపతి భక్తుడు వారి ఇంటి పూజాపత్రిని ప్లాస్టిక్ కవర్ వాడకుండా గంగలో పత్రి కలిపే క్రతువును నిర్వహణ చేయాలని నగర గణేశ ఉత్సవ సమితి గౌరవ అధ్యక్షులు సామాజిక వేత్త దూసర్లపూడి రమణరాజు కోరారు.

వరద పరిస్థితిపై అప్రమత్తంగా ఉండాలి

అల్లవరం,మేజర్న్యూస్ : అల్లవరం మండలంలోని బోడసకుర్రు, పల్లిపాలెంను గురువారం ఉదయం తహసీల్దార్ ఎస్.వి.వి. నరసింహరావు, ఎంపిడిఓ బి.కృష్ణ మోహన్ సందర్శించారు. గోదావరి వరదపరిస్థితి పరిశీలించి జాగ్రత్తలు తీసుకోవాలి అని వేటకు నదిలోకి వెళ్లరాదని స్థానికులకు చెప్పారు. పారిశుధ్యంపై శ్రద్ధవహించాలని కార్యదర్శిని ఆదేశించారు. తర్వాత గ్రామంలో వరద ఎక్కువ ఐతే నెలకొల్పే పునరావాస కేంద్రం పరిశీలించి పలు సూచనలు చేశారు. సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి, సొసైటీ ప్రెసిడెంట్ చింతా శ్రీను, కార్యదర్శి శ్రీనివాస్, విఆర్ఓ ఉల్లీసు పాల్గొన్నారు.

గణేష్ పందిళ్ల వద్ద సిసి కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి

– సిఐ కె.అశోక్ కుమార్

రామచంద్రపురం, మేజర్న్యూస్ : వినాయకుడు ని నిలబెట్టేవారు పోలీస్ పర్మిషన్ తప్పనిసరిగా తీసుకోవాలని, అంతేకాకుండా చవితి పందిళ్ల వద్ద విధిగా సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని రామచంద్రపురం సిఐ కె.అశోక్ కుమార్ తెలిపారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. కరెంట్ కనెక్షన్ కోసం డీడీ తీసుకోవాలన్నారు

మండపాలతో రోడ్డు మొత్తం బ్లాక్ చేయొద్దని అయన సూచించారు. కనీసం టూ వీలర్ వెళ్లేందుకైనా దారి ఇవ్వాలన్నారు. డీజే లకు అనుమతి లేదన్నారు. రాత్రి10 దాటిన తర్వాత మైక్‌లు ఆపివేయాలని, ఫైర్ సేఫ్టీ కూడా తప్పక పాటించాలని, శాంతియుత వాతావరణంలో పండుగ జరుపుకోవాలని సిఐ అశోక్ కుమార్ సూచించారు.

మధ్యాహ్న భోజన పథకం కార్మికుల అక్రమ తొలగింపులు ఆపాలి

కాకినాడ,మేజర్న్యూస్ : మధ్యాహ్న భోజనం పథకం కార్మికులను అక్రమ తొలగింపులు ఆపాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజకుమార్, సిఐటియు సహాయ కార్యదర్శి చంద్రమళ్ల పద్మ మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం పథకం గత 23 ఏళ్లుగా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేసి పాఠశాలకు వచ్చే విద్యార్థుల సంఖ్యను పెంచడం కోసం ఈ పథకాన్ని అమలు చేస్తున్నది కానీ ప్రభుత్వాలు మారుతున్నప్పుడల్లా ఈ పథకంలో పనిచేస్తున్న కార్మికులను రాజకీయ వేధింపులు చేస్తూ అక్రమ తొలగింపులు చేయడం దారుణం అన్నారు. డ్వాక్రా మహిళలనులక్షాధికారులను చేస్తానని చెప్పిన చంద్రబాబు నాయుడు 2001లో డ్వాక్రా గ్రూపుల నుండి పాఠశాలలో విద్యార్థులకు వేడివేడి భోజనం వండించి వడ్డించే విధంగా డ్వాక్రా మహిళలను నియమించారు. అప్పటినుండి ఈడోక్రా మహిళలు పాఠశాలలలో పిల్లలకు పౌష్టికాహారాన్ని అందిస్తూ వస్తున్నారు. ఈపథకంలో అట్టడుగు వర్గాలకు చెందినవారు రెక్కాడితే డొక్కాడని కుటుంబాలకు చెందిన మహిళలు దాదాపు 7,8 గంటల పనిచేస్తున్నారు. నెలకు 3000 అతి తక్కువ వేతనముతో పనిచేస్తున్నారు అన్నారు.

ప్రభుత్వాలు మారినప్పుడు పాఠశాల యాజమాన్య కమిటీల ద్వారా తొలగించడం విడ్డూరంగా ఉందన్నారు. నిత్యవసర సరుకుల ధరలు చూస్తే ఆకాశాన్నంటాయి,గ్యాస్‌ధరలుచూసుకుంటేభారీగా పెరిగిపోయింది, ధరలకు అనుగుణంగా కార్మికులకు వేతనాలు పెంచాలి, విద్యార్థులకు మెనూ చార్జీలు 20 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం ఇలాంటి దుర్మార్గపు పాలన చేసింది కాబట్టే ప్రజలు కనీస ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వకుండా పాతాళంలోకి తొక్కరు అన్నారు. అదేబాటలో ఇప్పుడున్నప్రభుత్వంకూడా చేస్తుందన్నారు. మధ్యాహ్న భోజన పథకం కార్మికుల జోలికొస్తే సహించేది లేదన్నారు. ఈ పథకాన్ని పటిష్టంగా ప్రభుత్వమే నిర్వహించాలన్నారు. పథకాన్ని ప్రైవేటు సంస్థలకు అప్పగించరాదన్నారు. ఈ జిల్లాలో కొన్ని మండలాల్లో వున్న అల్లూరి సీతారామరాజు ట్రస్టు మరియు అక్షయపాత్ర ట్రస్టుల వారు కూడా ప్రభుత్వ ఇచ్చిన మెనూ ప్రకారం కోడిగుడ్లు కూరవండి వడ్డించాలన్నారు. అల్లూరి సీతారామరాజు ట్రస్ట నుండి వర్కర్లకు జీతాలుఇచ్చేపద్ధతే మార్చాలి అన్నారు. వంటను వర్కర్లకు అప్పజెప్పాలని అన్నారు. వెంటనే అధికారులు స్పందించి వర్కర్ల ప్రత్యేకమైన బ్యాంకు ఖాతాలోనే జీతం వెయ్యాలని డిమాండ్ చేశారు. కరప, కాజులూరు, కిర్లంపూడి,జగ్గంపేట, ప్రత్తిపాడు, తుని, మండలాల్లో చోటా నాయకులు మధ్యాహ్న భోజన పథకం కార్మికులపై రాజకీయ వేధింపులు చేస్తూ అక్రమంగా తొలగిస్తున్నారు, మా కార్యకర్తలు పెట్టుకోవాలి మీరు మానేయండి అని మాట్లాడటం చాలా దారుణం అన్నారు. మేము వేసిన ఓట్లతో అధికారంలోకి వచ్చి మాకు జీవన ఉపాధి లేకుండా చేయడం సరికాదన్నారు. మాకార్మికుల జోలికొస్తే మా పోరాటాన్ని ఉధృతం చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు.

ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు

ఆత్రేయపురం,మేజర్న్యూస్ : సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి గురుపూజోత్సవ వేడుకలుఆత్రేయపురంలోఘనంగా నిర్వహించారు. స్థానిక మండల పరిసత్ కార్యాలయంలో మండలములో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయులను మరియు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగాఎన్నికైనకారింకి వెంకట సత్యనారాయణను ఎంపిడిఓ నాతిబుజ్జి, మండల టిడిపి అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు, మండల విద్యాశాఖాధికారులు పి.వరప్రసాదరావు, పచ్చాసాహెబ్‌ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ భారతదేశంలో గొప్ప విద్యావేత్త మరియు భారతదేశ 2వ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటారని తెలిపారు. విద్యార్థులకు విద్యా బుద్ధులు నేర్పి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర ఉపాధ్యాయులదే అని కొనియాడారు.

ఉపాధ్యాయులు సమాజ నిర్మాణములో క్రియాశీలకమైన పాత్ర పోషిస్తారని అన్నారు. మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన నాగేశ్వరరావు, సాయిరామ్, కారింకి ప్రసాద్, అదృష్టం,వీరభద్ర రావు, గోవిందు, కె.ప్రసాద్, సూర్య చంద్రం, వై.వి.రత్న కుమారి లను ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు ఎస్.వి.ఎన్.ఎస్. ప్రసాద్, వాసుకి పాల్గొన్నారు.

సమాజానికి దిక్సూచి ఉపాధ్యాయుడు

కాకినాడ, మేజర్న్యూస్ : సమాజానికి దిక్సూచి ఉపాధ్యాయుడు అని అటువంటి ఉపాధ్యాయులు సర్వత్ర పూజ్యనియులు అని లయన్స్ క్లబ్ సఖీ ప్రెసిడెంట్ ఉమాదేవి పేర్కొన్నారు. కాకినాడ శ్రీనగర్ గరల్స్ హై స్కూల్ లయన్స్ క్లబ్ సఖీ ఆధ్వర్యంలో టీచర్స్ డేని ఘనంగా నిర్వ హించారు. కార్యక్రమానికి లయన్స్ క్లబ్ సఖీ ప్రెసిడెంట్ ఉమాదేవి అధ్యక్షత వహించగా లయన్స్ క్లబ్ రీజీయన్ చైర్పర్సన్ పద్మతులసీ ముఖ్యఅతిథిగాను,లయన్స్ క్లబ్‌జోన్ చైర్మన్ డా. గరికిపర్తి నమఃశివాయ విశిష్టఅతిథిగా పాల్గొన్నారు. తొలుత లయన్స్ క్లబ్‌సభ్యులు డా.సర్వేపల్లి రాధకృష్ణ చిత్రపఠానికి పుష్పాంజలిని ఘటించారు. టీచర్స్ డేను శ్రీనగర్ నగరపాలక సంస్థ హై స్కూల్ ప్రదానోపాధ్యాయిని అనూరాధ,ఉపాధ్యాయురాలు పద్మవతి సారధ్యంలో స్కూల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులను లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ఉమాదేవి, ఆర్.సి. పద్మతులసీ,జెడ్.సి. డా.నమఃశివాయ, అడ్మిన్ నాగలక్ష్మి, సెక్రటరీ అను, రమణమ్మ, కుమారి, సరస్వతి పలువురు క్లబ్ సభ్యులు స్కూల్ విద్యార్థులు కలసి సాలువా కప్పి పుష్పాగుచ్చం అందించి ఫ్రూట్స్ అందించి ఘనంగా సత్కరించారు. అనంతరం టీచర్స్ డే సందర్భంగా విద్యార్థులు ఏర్పాటు చేసిన కేక్‌ను స్కూల్ హెచ్.ఎం. అనూరాధ కట్ చేయగా విద్యార్థులు స్మోక్ క్రాకర్స్ వెలిగించి సందడిచేసారు. కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులకు లయన్స్‌క్లబ్ సఖీసభ్యులు మట్టి వినాయకప్రతిమలను అందించారు. ఈసందర్భంగా లయన్స్ క్లబ్ సఖి ప్రెసిడెంట్ ఉమాదేవి మాట్లాడుతూ దేశానికి ఉత్తమ పౌరులను అందించడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకం అటువంటి ఉపాధ్యా యులను సత్కరించాలసిన అవసరం ఎంతైన ఉందన్నారు. ఈకార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

"గాడ్స్" ఆధ్వర్యంలో 'సీడ్' వినాయక విగ్రాహాలు పంపిణి

కాకినాడ, మేజర్న్యూస్ : గాడ్స్ క్రియోషన్ గిఫిట్టింగ్ ప్లాంట్స్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ అంశాన్ని దృష్టిలో వుంచుకుని మొక్క వినాయకుణ్ణి పూజిద్దాం అంటూ సీడ్ వినాయక విగ్రహాలను తయారు చేయించి ఉచితంచా పంపిణి చేస్తున్నారు. సంస్థ వ్యవస్థాపకురాలు మైలవరపు సుమనా సత్యనారాయణ చే నగరంలో పలుప్రాంతాలలో ని వారికి గత రెండు రోజులుగా అందచేస్తున్నారు. వందలాది వినాయక విగ్రహాలను గాంధీనగర్ యెగా సెంటర్ సభ్యులకు, వివేకానందా పార్కు వాకర్స్, యోగానందా ఆరోగ్య సభ్యులకు, మున్సిపల్ వర్కర్స్‌కు, సెక్యూరిటీ గాడ్స్‌కు, పెరెంట్స్‌కు, మిత్రులకు పలువురికి అందచేసారు. ప్రత్యేకంగా సిబ్బంది ద్వారా ఈ విగ్రహాలు గత నెలరోజులు గా తయారుచేయించడం జరిగిందని సుమన తెలిపారు. ఈవిగ్రహాల ప్రత్యేకతల ను వివరిస్తూ పూజానంతరం ఇంట్లోనే నిమర్జన చేసుకోవచ్చని అన్నారు. విగ్రహాల తయారు సమయంలో వివిధ మొక్కల తాలుకు విత్తనాలను కలిపి చేయడం వల్ల నిమర్జనఅనంతరం కొద్దిరోజులకు మొక్కలు మొలుస్తాయని చెప్పారు. ఎటువంటి కాలుష్యం కాని, పర్యావరణానికి హానిచేసే అంశం గాని ఇందులో లేకపోవడం వల్ల ఇంటికి మరిము ఒంటికి ఎంతో మేలుకలుగుతుందన్నారు. గత అయిదు సంవత్సరాలు గా ఇటువంటి విగ్రహాలను పంపిణీచేస్తున్నాని ఎంత మందో మొక్కలు పెరిగాయని చెప్పారని తెలిపారు. మొక్కలవల్ల పూజతో పాటు కొద్దిరోజులలో ఆరోగ్యవంతమైన ప్రసాదరూపంలో ఫలాలు,కూరగాయలు,తులసి వంటివి మనం పొందగలమని అన్నారు. యిటువంటి విగ్రహాలపూజలో పాల్గొన్న చిన్నారులకు భక్తితోపాటు పర్యావరణం పట్ల అవగాహన కలిగేందుకు అవకాశ ముంటుదని చెప్పారు. ప్రజల నుండి మంచి స్పందన రావడం ఎంతో ఆనందంగా వుందని వివరిస్తూ వచ్చే సంవత్సరం నుండి భారీస్థాయిలో పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతామని అన్నారు.

ఈ నెల 11న ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ప్రతిఘటన నిరసన

కొవ్వూరు, మేజర్ న్యూస్ : కొవ్వూరు స్థానిక మెరకవీధి అంబేద్కర్ విగ్రహం వద్ద ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఈ నెల 11వ తేదీన ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆల్ ఇండియా దళిత సంఘాలు జేఏసీ తరఫున ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ప్రతిఘటన నిరసన కార్యక్రమం జయప్రదం చేయాలని ఎస్సీ వర్గీకరణ పోరాట సమితి నాయకులు సాకా పుల్లారావు అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మాల మహాసభ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ బొంత శ్యామ్ రవి ప్రకాష్ మాట్లాడుతూ ఆగస్టు ఒకటో తేదీన సుప్రీంకోర్టు రాష్ట్రాలకు వర్గీకరించుకునేందుకు అవకాశం ఇచ్చిందన్నారు. ఇది రాజ్యాంగ విరుద్ధమని దీనిని పున: పరిశీలించాలని అన్నారు. అందులో భాగంగా దేశంలోని అన్ని సంఘాలతో కలిపి ఢిల్లీలో ఈనెల 11వ తేదీన నిరసన కార్యక్రమాన్ని చేపట్టనున్నాయని తెలిపారు. మాల మహానాడు రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి మాసా ఆనంద్ మాట్లాడుతూ ఆర్టికల్ 341 అనుసరించి ఒక కులాన్ని చేర్చాలన్న, తీసేయాలన్నా పార్లమెంట్ ద్వారా చేయాలని కోర్టుకు అధికారం లేదని అన్నారు. మాల మహాసభ, మాల సంఘాల జేఏసీ, మాల మహానాడు ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుబతాల సురేష్, చిట్టి బత్తులు, ఎం. బంగారయ్య, చిట్టే రాజు, పాతాళ రవి, బి.బ్రహ్మానందం తదితరులు పాల్గొన్నారు.

చిరస్మరణీయురాలు సావిత్రీ బాయి పూలే

రామచంద్రపురం, మేజర్న్యూస్ : భారతీయ సంఘ సంస్కర్త, రచయిత్రి, భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయిని సావిత్రీ బాయి పూలే అని నియోజకవర్గం యం.బి.సి. సంఘం అధ్యక్షుడు యాట్ల నాగేశ్వరరావు అన్నారు. గురుపూజోత్సవం సందర్భంగా ద్రాక్షారామ మసీదు సెంటర్‌లో ఉన్న సావిత్రీ బాయి పూలే, మహాత్మా జ్యోతిరావు పూలే దంపతులు విగ్రహాలకు యాట్ల నాగేశ్వరరావు,ఆయన భార్యమాజీ ఎం.పీ.టీ.సీ. మత్స్యకార మహిళాసహకార సంఘం అధ్యక్షురాలు మరియు న్యాయవాది యాట్ల రోజారాణి పూలమాలలువేసినివాళులు అర్పించారు. అనంతరం యాట్ల మాట్లాడుతూ ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్య పడుతుందని నమ్మిన ఆమె తన భర్త మహాత్మా పూలేతో కలిసి 1848 జనవరి 1న పూణే లోని విశ్రాంబాగ్ వాడాలో దేశంలోనే తొలి బాలికల పాఠశాల స్థాపించి నడిపారు. ఇది నచ్చని పెత్తందారీ కులాలవారు పాఠశాలకు వెళ్ళే దారిలో సావిత్రీబాయిపై బురద జల్లడం, పేడ ముద్దలు వేయడం, రాళ్ళు విసరడం వంటి వేధింపులకు పాల్పడినా బెదరకుండా ప్రతీరోజు ఇంటి నుండి పాఠశాలకు వెళ్ళేముందు సంచిలో ఒక చీర పెట్టుకొని వెళ్ళేవారు. బురద పడిన చీరను తీసివేసి వేరే చీరను మార్చుకుని పాఠశాలలో బాలికలకు విధ్యాభ్యాసం నేర్పించేవారు. పూలే దంపతులు ను ఆదర్శంగా తీసుకుని నేను, నా భార్య వారి విగ్రహాలు పెట్టడం మా అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. జనవరి 3వ తేదీన ఆమె జయంతి రోజున మహిళా టీచర్స్ డేగా ప్రభుత్వం అధికారికంగా ప్రకటించాలని, ఆమెకు భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు.

రాజవొమ్మంగిలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

-ఉత్తమ సేవలు అందించిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం

రాజవొమ్మంగి,మేజర్న్యూస్ : మండల కేంద్రమైన రాజవొమ్మంగి విద్యావనరుల కేంద్రంవద్దఉత్తమసేవలు అందించిన ఉపాధ్యాయును ఘనంగా సత్కరించి ప్రశాంస పత్రాలు అందజేశారు. ఎంపీడీవో యాదగిరేశ్వరరావు ఆధ్వర్యంలో ఎం ఈ ఓ సత్యనారాయణ దొర అధ్యక్షతనఎంపీపీ గోము వెంకటలక్ష్మి, గ్రామ సర్పంచ్ గొల్లపూడి రమణి, తహసిల్దార్ కారం సత్యనారాయణముఖ్య అతిథులుగా పాల్గొనగా ఎంఈఓ2 తూము సూరయ్య రెడ్డికార్యక్రమాన్ని పర్యవేక్షించారు. మండలానికి చెందిన ఉపాధ్యాయులు జిల్లా కేంద్రంలోను, రంపచోడవరం డివిజన్ కేంద్రంలోని ఉత్తమ ఉపాధ్యాయులుగా ఉన్నత అధికారులు చేతుల మీదగాఅవార్డులు అందుకున్నారు. గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని6 స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని ఉత్తమ సేవలు అందించిన ఉపాధ్యాయులందరిని ఘనంగా సత్కరించడం జరిగింది. కే ఆశ, సతీష్, కోటేశ్వరరావు, దుర్గా ప్రశాంత్, వరలక్ష్మి, సింహాద్రి రావు, ఎం. రమేష్ బాబు, జినలిని సుహాసిని, దేవి, కే.శంకర్, టి. రాజ్యలక్ష్మి, పిదేవుడు,కె.రాజుబాబు,అప్పన్న,అమ్మాజీ, సత్యనారాయణ, శ్రీనివాసరావు, మంగారెడ్డి తదితర ఉపాధ్యాయ లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులకు జ్ఞాపకలు, ప్రశంస పత్రాలు ఎక్స్ ఎంపిపిటి ప్రభ అందజేశారు.

పి సుబ్రహ్మణ్యేశ్వరి, ఎం.సత్యవతి, పుల్లి సత్యనారాయణ జి జే మిల్టన్ జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు అందుకున్నారు. అలానే రాజ్ దినకర్, టీబొజ్జ,జె.లోవరాజు రంపచోడవరంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ప్రశంస పత్రాలు అందుకున్నారు. యూటీఎఫ్ నాయకులు ఉదయ్, పైడిమల్లి, రమణ, వెంకటలక్ష్మి, ప్రసన్న, జ్యోతి, కానెం శ్రీను, జి.శ్రీను,బి.శ్రీను, మురళి కృష్ణ, సుబ్బారావు, రాజు బాబు, అధిక సంఖ్యలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని యానిమేటర్లు ఆందోళన

రంపచోడవరం,మేజర్న్యూస్ : సీఐటీయూ ఆధ్వర్యంలో వెలుగు యానిమేటర్లు రంపచోడవరం ఐటీడీఏ వద్ద గురువారం ఆందోళన నిర్వహించారు. వెలుగు యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు బసిరమ్మ అధ్యక్షతన రంపచోడవరం సీఐటీయూ జిల్లా కార్యాలయం నుండి ఐటీడీఏ కార్యాలయం వరకు నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మట్ల వాణిశ్రీ, జిల్లా ఉపాధ్యక్షుడు కె.శాంతిరాజు, వెలుగు యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి అరగటి రామకృష్ణ మాట్లాడుతూపొదుపుసంఘాలలో సమర్థవంతంగా పనిచేస్తున్న వి.వో.ఏ.లకు బకాయి జీతాలు చెల్లించకుంటే వారి కుటుంబ పోషణ ఎలా గడుస్తుందని ప్రశ్నించారు. అనేక సార్లు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఐటీడీఏ వద్ద ఆందోళనలు చేసినా సమస్యలు పరిష్కారం చెయ్యడంలో అధికారులు నిర్లక్ష్య ధోరణిలో ఉన్నారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి మూడు నెలలు దాటినా నేటికీ సమస్యలు పట్టించుకోలేదని ఆరోపించారు. సమస్యలు పరిష్కారం చెయ్యకపోగా రాజకీయ కక్షసాధింపు గా వందల మంది వెలుగు యానిమేటర్లను కూటమి ప్రభుత్వం తొలగించడం సరైన పద్ధతి కాదన్నారు. ప్రమాద బీమా 10 లక్షలు కల్పించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం ఇచ్చిన మూడు సంవత్సరాల కాల పరిమితి సర్కులర్ ను రద్దు చేయాలని కోరారు. ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా ఆందోళన చేస్తున్న వెలుగు యానిమేటర్ల వద్దకు ఐటీడీఏ ఏ.ఓ, వెలుగు ఏ.పి.డి వచ్చి ఐదు రోజుల్లో పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఏ.ఓ.కి అందజేశారు. ఈ లోగా సమస్యలు పరిస్కారం చెయ్యకపోతే ఈ నెల 16వ తేదీ నుండి మొత్తం వెలుగు యానిమేటర్లు అందరూ విధులు బహిష్కరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వెలుగు యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు జి.వరుణ్, బసిరమ్మ, జిల్లా సహాయక కార్యదర్శి చందు, నరసింహ, సుబ్బలక్ష్మి, మంగయమ్మ, కృష్ణకుమారి, సత్యనారాయణ, భవానీ, ఏడు మండలాల 300 మంది వెలుగు యానిమేటర్లు పాల్గొన్నారు.

ప్రశాంతంగా వినాయకుని చవితి పండగను జరుపుకోవాలి

-మండపాల్లో విలువైన వస్తువులు,హుండీలపై నిర్వాహకులు శ్రద్ధగా ఉండాలి

-అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

-కొత్తపేట ఎస్సై జి.సురేంద్ర

కొత్తపేట,మేజర్న్యూస్ : వినాయక చవితి పండగను అత్యంత భక్తిశ్రద్ధలతో,ప్రశాంతకరమైన వాతావరణంలో జరుపుకోవాలని కొత్తపేట ఎస్సై జి.సురేంద్ర సూచించారు. మండల పరిధిలోని పలు చోట్ల ఏర్పాటు చేసే వినాయకుని మండపాలకు పోలీస్ శాఖ నుండి అనుమతులను నిర్వహణ కమిటీలు తప్పక పొందాలని ఎస్సై అన్నారు. చవితి ఉత్సవాల వివరాలను తెలుసుకునేందుకు ప్రభుత్వం సింగిల్ విండో విధానాన్ని అమలు చేసిందని ఆయన వివరించారు. చవితి ఉత్సవ మండపాల ఏర్పాటు కోసం వినాయక ఉత్సవ కమిటీలు అనుమతి కోసం ఫోన్ నెంబర్ 7995095800 వాట్సాప్ నంబర్‌ను గానీ , ప్రత్యక్షంగా స్థానిక పోలీసులను సంప్రదించాలని అన్నారు. మండపంలో విలువైన వస్తువులు,హుండీలపై నిర్వాహకులు శ్రద్ధగా ఉండాలని అన్నారు. పోలీస్ నిబంధనల ప్రకారం అనుమతి పత్రాన్ని మండపాలకు అతికించాలన్నారు. నిమజ్జన సమయంలో ఊరేగింపుమార్గాన్ని,నిమజ్జన ప్రాంతాన్ని కమిటీ సభ్యులు తెలియజేసి, జాగ్రత్తలువహించాలన్నారు. అలాగే నవరాత్రుల సమయంలో అల్లర్లతో కూడిన కార్యక్రమాలు, అశ్లీల నృత్యాలు,అసాంఘిక కార్యకలాపాలకు, ఎవరైనా పాల్పడితే అట్టివారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై సురేంద్ర హెచ్చరించారు.

ఆరోగ్య రక్షణ కల్పించాలి

- ఎక్సైజ్ మంత్రికి కల్లు, మద్యం వినియోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు బహిరంగ లేఖ

కాకినాడ,మేజర్న్యూస్ : కూటమి ప్రభుత్వ ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర కి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కల్లు, మద్యం వినియోగదారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు సత్యానంద బాబు గురువారం బహిరంగ లేఖ పంపారు. గత ప్రభుత్వ కాలంలో మద్యం వినియోగదారుల ఆరోగ్యం దెబ్బతిని తీవ్ర రోగాల బారిన పడ్డారని గుర్తు చేశారు. ఈసారి నూతన పాలసీలో నాణ్యమైన మద్యం తక్కువ ధరకు అందించేలా కృషి చేయాలని మంత్రి కొల్లు రవీంద్ర ను కోరారు. మద్యం షాపులకు ఆనుకొని పరిమిట్ రూములు ఆరోగ్యకరమైన వాతావరణంలో ఏర్పాటు చేసేలా చట్టం చేయాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో కొంచెం మార్పు తీసుకురావాలన్నారు. కొద్దిగా తాగి నడిపేవారిపై ఇబ్బంది లేని చర్యలు తీసుకొని,ఓమోతాదుకు మించి మద్యం సేవించినవారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని, ఆ రకంగా ఆలోచన చేయాలని సత్యానంద బాబు పేర్కొన్నారు. కొన్ని ప్రత్యేక సమయాల్లో అనగా పండగ దినాల్లో అతిగా తాగి పడిపోవడం, స్థిమితం కోల్పోవడం ఇలాంటి వారి రక్షణకు తగు చర్యలు చేపట్టాలని కోరారు. తప్పనిసరిగా మద్యం షాపులలో, బార్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నాణ్యమైన మద్యం అందేలా చర్యలు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కల్లు, మద్యం వినియోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు విజ్జి సత్యానంద బాబు కోరారు.

పెరవలి మండలం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురుపూజోత్సవం

పెరవలి, మేజర్‌న్యూస్ : పెరవలి మండలం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 5వ తేదీ గురువారం గురుపూజోత్సవ కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా రిటైర్డ్ టీచర్ పెరవలి మండలం లయన్స్ క్లబ్ ఫాస్ట్ ప్రెసిడెంట్ శిరిగినీడి శేషగిరిరావును పెరవలి మండలం లైన్స్ క్లబ్ సభ్యులు పీడీజి మాదిరెడ్డి బాబుజిరావు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. తదుపరి మరొక సభ్యుడు జ్యోతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ అధినేత హెడ్మాస్టర్ అయిన పీ కేశవమూర్తిని కూడా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెరవలి మండలం లైన్స్ క్లబ్ అధ్యక్షులు కోలా సీతయ్య నాయుడు సెక్రటరీ బూరుగుపల్లి రాజు డైరెక్టర్లు ఏడిద వీర వెంకట సత్యనారాయణ మూర్తి సలాది ఉదయభాస్కరరావు ఒంటెద్దు గోవిందరాజులు నాయుడు పాల్గొన్నారు.

ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవం

అల్లవరం,మేజర్‌న్యూస్ : డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం గోడితిప్ప ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల దినోత్సవం ఎస్ఎంసి చైర్మన్ కొల్లు వేణుగోపాల్ అధ్యక్షతన కో-అప్టేట్ సభ్యులు, ఎస్ఎంసి సభ్యులు, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఉపాధ్యాయులచే కేక్ కట్ చేయించి ప్రతి ఒక్క ఉపాధ్యాయుడుని దుస్సాలువాతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా కో-ఆపరేటివ్ సభ్యులు అడ్వకేట్ కొల్లు త్రినాథ్ వర్మ మాట్లాడుతూ ఈ స్కూల్ మౌలిక సదుపాయాల కల్పనకు తమ వంతు కృషి చేస్తానని, ప్రతి ఒక్క విద్యార్థి సర్వేపల్లి రాధాకృష్ణ ఆదర్శంగా తీసుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముత్యాల నరసింహారావు, ఉపాధ్యాయులు బసవ శేషాంబ, మోసుగంటి లక్ష్మీ ప్రసన్న, సాల్మన్ రాజు, లోకేశ్వరరావు, ఎస్ఎంసి వైస్ చైర్మన్ యర్రంశెట్టి దుర్గా లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జెఎన్టీయుకెలో ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు

కాకినాడ,మేజర్‌న్యూస్ : జెఎన్‌టియుకె ప్రాంగణంలో గురువారం సాయంత్రం సెనేట్ హాలు నందు డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ (యుసిఇకె) మరియు జెఎన్‌టియుకె యుసిఇకె టీచింగ్ అసోసియేషన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో గురుపూజోత్స వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ.కెవిఎస్‌జి.మురళీకృష్ణ విచ్చేయగా గౌరవ అతిథులుగా రెక్టార్ ప్రొ.కెవి.రమణ,ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ప్రొ.వి.రవీంద్ర నాథ్, ఓఎస్‌డి ప్రొ.డి.కోటేశ్వరరావు, యుసిఇకె ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ ప్రొ.జి.వి.ఎస్.ఆర్.దీక్షితులు,వైస్‌ప్రిన్సిపాల్ (అడ్మినిస్ట్రేషన్) ప్రొ.ఎం. స్వరూపారాణిలు వేదికనలంకరించారు.చీఫ్ ఇంజనీర్ & జెఎన్‌టియుకె యుసిఇకె టీచింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ప్రొ. వి.శ్రీనివాసులు కార్యక్రమానికి అధ్యక్షత వహించి అతిథులకుస్వాగతంపలకగా అతిథులు జ్యోతిప్రజ్వలన గావించి డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు.

ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ.కెవిఎస్‌జి.మురళీకృష్ణ మాట్లాడుతూ అధ్యాపకులు విద్యార్థులకు వైవిధ్యభరితంగా బోధిస్తే విద్యార్థి పాఠ్యాంశాలపై పట్టు సాధిస్తాడన్నారు. విద్యార్థులు ముఖ్యంగా ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులను కూడా గురువులుగా భావించినపుడే ఉన్నత స్థాయికి చేరుకుంటారన్నారు. తరగతి గది అనేది ఒక ప్రసూతి గది అని,ఆగదిలోనేవిద్యార్థులుజ్ఞానాన్ని సముపార్జిస్తారన్నారు. ప్రతీ ఒక్కరి జీవితంలో విజ్ఞానపు వెలుగులను ప్రకాశింపజేసేది గురువులు మాత్రమేనన్నారు. అధ్యాపకులు ఎల్లప్పుడు నైతిక విలువలను పాటిస్తూ సమాజ ఉన్నతికి తోడ్పడాలన్నారు.

అధ్యాపకులు విద్యార్థులకు మార్గదర్శకంగాఉంటేమంచివ్యక్తిత్వం అలవడుతుందన్నారు.రెక్టార్ ప్రొ.కెవి.రమణ మాట్లాడుతూ విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దే ఉపాధ్యాయ వృత్తిలో ఎంతో సంతృప్తి ఉంటుందన్నారు.అధ్యాపకులు కలిసికట్టుగా ఉంటూ విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దాలన్నారు.ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ప్రొ.వి.రవీంద్రనాథ్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి అనేది సమాజానికి సేవ చేసే గొప్ప అవకాశం వంటిదన్నారు. డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ ప్రపంచంలోనే అత్యుత్తమ పురస్కారమైననోబెల్ అవార్డుకి 27సార్లు నామినేట్ అయ్యారన్నారు. అనంతరం యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ (యుసిఇకె) నుండి ఉత్తమ అధ్యాపకులుగా ఎంపికైన ప్రొ.డి.కోటేశ్వరరావు (సివిల్ ఇంజనీరింగ్), ప్రొ.కె.రవీంద్ర (ఈఈఈ), ప్రొ.ఏ.స్వర్ణకుమారి (మెకానికల్ ఇంజనీరింగ్), డా.కె.రాజశేఖర్ (ఈసిఈ), ప్రొ.ఏ.ఎస్.ఎన్.చక్రవర్తి (సిఎస్ఈ), ప్రొ.జివిఎస్ఆర్. దీక్షితులు, రిటైర్డ్ ప్రొఫెసర్‌లు ప్రొ.జి.అబ్బయ్య, ప్రొ.జెవిఆర్.మూర్తిలు అతిథుల చేతుల మీదుగా అవార్డులను అందుకున్నారు.ముందుగా యుసిఇకె సివిల్ ఇంజనీరింగ్ విభాగం సెమినార్ హాలులో ఓఎస్‌డి & సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ప్రొ.డి.కోటేశ్వరరావుఅధ్యక్షతన గురుపూజోత్స వేడుకలను నిర్వహించగా ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ.కెవిఎస్‌జి.మురళీకృష్ణ ముఖ్యఅతిథిగా విచ్చేసి డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమాలలో డైరెక్టర్‌లు, స్పెషల్ ఆఫీసర్‌లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సమాజం ప్రగతిలో ఉపాధ్యాయులే కీలకం

గొల్లప్రోలు,మేజర్‌న్యూస్ : సమాజ ప్రగతిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని పలువురు పేర్కొన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకొని గొల్లప్రోలు గాంధీనగర్‌లో గల స్వామి వివేకానంద జ్ఞాన మందిర్లో గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని స్వచ్ఛ గొల్లప్రోలు సభ్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ సైనికుడు, విశ్రాంతి ఉపాధ్యాయుడుచేదులూరిసత్యనారాయణనుఘనంగా సన్మానించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడం ద్వారా సమాజ అభివృద్ధిలో ఉపాధ్యాయులు కీలక పాత్ర వహిస్తున్నారని పేర్కొన్నారు. సర్వేపల్లి సేవలను ఆదర్శంగా తీసుకుని ప్రతిఒక్కరూ ప్రగతికి పాటుపడాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వర్ధనపు వీర్రాజు, స్వచ్ఛ గొల్లప్రోలు కన్వీనర్ కొసిరెడ్డి రాజా, సభ్యులు పడాల బాలరాజు, సోడిపినీడి పుల్లపురాజు, కర్రి కొండలరావు, దర్శిపూడి విశ్వేశ్వరరావు, కీర్తి ఆదినారాయణ, పడాల కన్నారావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో మట్టి గణపతిని పూజిద్దాం...

-వినాయక మండపాల వద్ద సినిమా పాటలు వద్దు

-శ్రీబాలగంగాధర్ తిలక్ గణేష్ ఉత్సవ కమిటీ

పిఠాపురం,మేజర్‌న్యూస్ : అత్యంత భక్తిశ్రద్ధలతో వినాయక చవితి పండుగను నిర్వహించుకో వాలని, మట్టి గణపతిని పూజించి పర్యావరణ పరిరక్షణకు మన వంతు తోడ్పాటును అందించాలని పిఠాపురం శ్రీ బాలగంగాధర్ తిలక్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు. ది.05 సెప్టెంబర్ 24 గురువారం ఉదయం 11 గంటలకు పిఠాపురం శ్రీరాజరాజేశ్వరీ హోటల్ ఫంక్షన్ హాల్ నందు శ్రీ బాల గంగాధర తిలక్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు వెంకటేశ్వరరావు,సురేంద్రదత్త మాట్లాడుతూ... ముందుగా ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. ది.07 సెప్టెంబర్ 24 శనివారం వినాయక చవితి సందర్భంగా వినాయక మండపాలు నిర్వహించే వారు మట్టి గణపతి విగ్రహాలు పెట్టుకుని, పండుగను ఎంతో భక్తిశ్రద్ధలతో శాస్త్రోక్తంగా పూజలు,భజనలు,పురాణ ప్రవచనాలతో ఆధ్యాత్మికంగా వినాయక నవరాత్రులు నిర్వహించుకోవాలని, ఎంత ఎత్తు విగ్రహాలు పెట్టాం అనే పోటీగా కాకుండా, ఎంత ఐకమత్యంగా, కులాలకు, రాజకీయాలకుఅతీతంగా,అత్యంతవైభవంగా నిర్వహించుకుంటున్నాం అనేది ముఖ్యమన్నారు.వినాయకునిముందు సినిమా పాటలు పెట్టుకుని డాన్స్‌లు చేయకుండా... నియమ నిష్టలతో భక్తిశ్రద్ధలతో వినాయకుని పూజించడంద్వారావిఘ్నేశ్వరుని కరుణా కటాక్షములు లభిస్తాయన్నారు. నిమజ్జన కార్యక్రమం చేసేటప్పుడు అత్యంత నియమ నిష్ఠలతో, సినిమా పాటలు, అశ్లీల నృత్యాలు, మద్యపానం లాంటి అసాంఘిక కార్యక్రమాలు లేకుండా చేయాలని పిఠాపురం శ్రీబాలగంగాధర తిలక్ గణేష్ ఉత్సవ కమిటీ పిఠాపురం వారు వినాయక మండపాలు నిర్వహించే భక్తులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వరరావు హిందూ, ఆర్ కె.రామచంద్ర, సురేంద్ర దత్త, జగన్నాథ శర్మ, ఈశ్వరరావు, ప్రసాద్ పాల్గొన్నారు.

జీ తెలుగు వినాయక చవితి మెగా సంబరం ఆర్ఆర్ఆర్ గణేశా..

-ఈ ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు..!

రాజమహేంద్రవరం, మేజర్‌న్యూస్ : ఫిక్షన్, నాన్-ఫిక్షన్ షోలతో నిరంతం తెలుగు ప్రేక్షకులకు వినోదం పంచే ఛానల్ జీ తెలుగు. పండుగల వేళ రెట్టింపు వినోదంతో అలరించే జీతెలుగు ఈ వినాయక చవితికి మరో సరికొత్త కార్యక్రమాన్ని అందించేందుకు సిద్ధమైంది. అలనాటి తారలు రాధ, రాధిక ముఖ్య అతిథులుగా సందడి చేసిన జీ తెలుగు మెగా సంబరం ఆర్ఆర్ఆర్ గణేశా. మీ అభిమాన నటీనటులు, ముఖ్య అతిథుల సమక్షంలో అంగరంగ వైభవంగా జరిగిన వినాయక చవితి వేడుక ఆర్ఆర్ఆర్ గణేశా ఈ ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు, మీ జీ తెలుగులో, తప్పక చూడండి..! జీ తెలుగు నటీనటులు అందరూ కలిసి ఈ వినాయక చవితిని ప్రత్యేకంగా జరుపుకోనున్నారు.ఈకార్యక్రమానికి టాలీవుడ్ సీనియర్ హీరోయిన్స్ రాధ, రాధిక ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. రాధ, రాధిక గ్రాండ్ ఎంట్రీతో ప్రారంభమయ్యే ఈ వేడుక ఆద్యంతం మనసును హత్తుకునే ప్రదర్శనలు, కడుపుబ్బా నవ్వించే కామెడీ పంచులతో సరదాగా సాగింది. డైలాగ్ వార్తో మొదలైన రాధ, రాధికల జట్ల మధ్య పోటీ అంత్యాక్షరీతో మరింత సబంరంగా కొనసాగింది. ఆటపాటలతో పాటు, ఆకట్టుకునే స్కిట్‌తో డ్రామా జూనియర్స్ పిల్లల ప్రదర్శన ప్రేక్షకులను అలరిస్తుంది. అంతేకాదు, జీ తెలుగు పాపులర్ రియాలిటీ షో 'బ్రతుకు జట్కా బండి'ని ఈ వేదికపై మరోసారి ప్రేక్షకులకు అందించారు. ఈ కార్యక్రమంలో రాధ, రాధికఒకజంటమధ్యసమస్యను పరిష్కరిం చడానికి ప్రయత్నిస్తారు. ప్రస్తుతందేశంలో జరుగుతున్న అంశాలను ప్రతిబింబిస్తూ, జీ తెలుగు నారి శక్తిగా దీప్తి మన్నె మహిళలకు ఆత్మరక్షణ పాఠాలు నేర్పిస్తుంది.

నిరుపేద కుటుంబానికి భరోసా స్వచ్ఛంద సంస్థ చేయూత

సామర్లకోట,మేజర్‌న్యూస్ : సామర్లకోట పట్టణానికి చెందిన నిరుపేద కుటుంబానికి భరోసా స్వచ్ఛంద సంస్థ అండగా నిలిచారు.స్థానిక కోటపేట ప్రాంతానికి చెందిన బంగారు బాబు ఇటీవల అనారోగ్య కారణాల వల్ల మృతి చెందారు.ఆయనకి భార్య ఝాన్సీ,ఒక ఆడపిల్ల,ఒక మగ పిల్లవాడు వున్నారు.భర్త మృతితో బంగారు బాబు కుటుబం ఆర్థికంగాతీవ్రఇబ్బందులను ఎదుర్కుంటూ వుండగా ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వారు నివసించే పెంకుటిల్లు పూర్తిగా కూలిపోవడంతో నిలువు నీడ లేకుండా పోవడంతో,ఆర్థిక ఇబ్బందులతోనే దగ్గరలో వున్న చిన్న పూరి పాకలో పిల్లలతో అద్దెకి వుంటుంది.వీరి సమస్యను తెలుసుకున్న భరోసా స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ శేషారెడ్డి, ప్రెసిడెంట్ జి ఎస్ ఎన్ సతీష్ లు ఝాన్సీ బాబు చదువు నిమిత్తం సంవత్సరం ఫీజు రూ. 7వేలును చెల్లించి,ఒక నెలకు సరిపడ కిరాణా సరుకులు అందజేసారు. భవిష్యత్తులో వీరి ఇంటి నిర్మాణం నిమిత్తం సైతం తమ వంతు ఆర్థిక సహకారాన్ని అందజేయడం జరుగుతుందని శేషారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో భరోసా స్వచ్ఛంద సంస్థల నంబర్స్ వి నాగబాబు, గంగాధర్, మరియు డి చంద్రశేఖర్ స్పాట్ లు పాల్గొన్నారు.

వ్యవసాయ అనుబంధ రంగాల్లోనీ 40 మంది డీలర్లకు

'దేశీ' ధ్రువపత్రాల ప్రధానోత్సవం -ఎస్.మాధవరావు

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : జిల్లా పరిధిలో 8 వ బ్యాచ్ గా 40 మంది వ్యవసాయ అనుబంధ రంగాల్లో డీలర్ల గా వ్యవహరిస్తున్న వారికి "దేశి డిప్లొమా ఇన్ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ సర్వీసెస్ ఇన్‌పుట్ డీలర్స్ అర్హత ధ్రువపత్రాల ను అందచేసినట్లు జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ మాధవరావు తెలిపారు. గురువారం స్థానిక స్టేడియం రోడ్డులోని గంటా గని రాజు కల్యాణ మండపంలో 'దేశీ ' 48 వారాల శిక్షణ కార్యక్రమం పూర్తిచేసిన తదుపరి ధ్రువపత్రాల ప్రధానోత్సవ కార్యక్రమం కు ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాధవ రావు మాట్లాడుతూ, ఫార్మసీ రంగంలో మెడికల్ షాపులు నిర్వహించే వారు ఏ విధంగా ఫార్మా ధ్రువపత్రం కలిగి ఉంటారో, ఏడి విధంగా వ్యవసాయ అనుబంధ రంగాల్లో డీలర్ల కూడా తప్పనిసరిగా సంబంధిత విద్యా అర్హత కలిగి ఉండాలని లేదా మేనేజ్ 2003 సంవత్సరంలో ప్రవేశ పెట్టిన స్వీయ-ఆర్థిక "ఒక-సంవత్సర డిప్లొమా ఇన్ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ సర్వీసెస్ ఇన్‌పుట్ డీలర్స్ సర్టిఫికెట్ కలిగి ఉండాలని పేర్కొన్నారు. డీలర్లు ఎవరైతే విత్తనములు ఎరువులు, పురుగు మందులు వ్యాపారం చేయుచున్న వారికి డిప్లొమా కోర్సు ని 12 నెలలు పాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో అనుభవజ్ఞులైన వ్యవసాయ శాఖలో పనిచేసిన అధికారులు మరియు శాస్త్రజ్ఞులతో వారానికి ఒకరోజు చొప్పున (ఆదివారం) మొత్తం 48 వారాలు ట్రైనింగ్ ను ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఆమేరకు తూర్పు గోదావరి జిల్లాలో నీ 40 మంది డీలర్లు లకి 8 వ బ్యాచ్ గా శిక్షణా కార్యక్రమం నిర్వహించి, ధ్రువపత్రం జారీ చేస్తున్నామన్నారు. ఇందులో అర్హత పొందుట ద్వారా ఎరువు, పురుగు మందులు లైసెన్సు ద్వారా వ్యాపారము చెయుటకు అర్హత కల్పించుట జరుగు చున్నదని పేర్కొన్నారు. ఈ 12 నెలలు శిక్షణ పొందిన డీలర్లు తప్పని సారిగా, రైతులకు నాణ్యమైన ఉత్పత్తులు అందించుటలో ప్రధాన భూమిక పోషిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం కి సమన్వయ కర్త , సాంకేతిక నిర్వహణ నిపుణులుగా ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్ వై. జ్యోతిర్మయి , ఫెసిలిటేటర్ గా డా కె వి సీతారామయ్య వ్యవరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆత్మ పిడి వై జ్యోతిర్మయి, సహాయ సంచాలకులు (వ్యవసాయ) శ్రీనివాస రెడ్డి, మల్లిఖార్జున రావు, జయ రామ లక్ష్మీ , ఫెసిలిటేటర్ సీత రామయ్య, రిటైర్డ్ జాయింట్ డైరెక్టర్ సత్యనారాయణ, డీలర్ లు తదితరులు పాల్గొన్నారు.

కంసాలిపాలెం- మాధవరం మార్గంలో

ఎర్ర కాలువ ప్రవాహాన్ని పరిశీలించిన జెసి చిన్న రాముడు

నిడదవోలు,మేజర్‌న్యూస్ : నిడదవోలు మండలం పరిధిలో కంసాలిపాలెం-మాధవరం మార్గంలో ప్రవహిస్తున్న రహదారి పైకి ఎర్రకాల్వ నీరు చేరడంతో క్షేత్ర స్థాయిలో పర్యటించి వాస్తవ పరిస్థితులకు అంచనా వేయడం జరిగిందని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు తెలిపారు. గురువారం నిడదవోలు తహసీల్దార్ బి. నాగరాజు నాయక్,ఇతర అధికారులతో కలిసిజెసిపరిస్థితులను సమీక్షిం చారు. గోదావరీ నదికి వరద ఉధృతి, మరో పక్క ఏజన్సీ ప్రాంతాల్లో అధిక వర్షపాతం నమోదు కారణంగా ఎర్ర కాలువ ప్రవాహ స్థాయి పెరిగి తూర్పు - పశ్చిమగోదావరి జిల్లాలకు రాకపోకలు ఆటంకాలు ఎదురైనట్లు తెలిపారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు, ఎర్రకాల్వ నీరు ఉధృతంగా ప్రవహిస్తున్న కారణంగా తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు మండల కంసాలిపాలెం పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం మండలం మాధవరంగ్రామాలకురాక పోకలు పూర్తిగా నిలిచి పోయాయనీ,ఈ ప్రాంతం వాసులకి ప్రధాన రహదారి మార్గం లో నిత్యం స్థానికంగా నివాసం ఉండే ప్రజలు, ఇక్కడి నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లే ఉద్యోగులు, రైతులు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవడం జరిగిందన్నారు..ఎటువంటి ప్రమాదం జరుగకుండా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రజల్ని అప్రమత్తం చెయ్యడం జరిగిందన్నారు. కలెక్టర్ వారి ఆదేశాల మేరకు క్షేత్ర స్థాయిలో పర్యటించినట్లు జెసి చిన్న రాముడు పేర్కొన్నారు.

.ఈ రహదారి మార్గంలో తక్షణ పనులు చేపట్టడంతో పాటు శాశ్వత పరిష్కారం దిశగా ప్రతిపాదనలు సిద్ధం చేసి చేసి ప్రభుత్వానికి నివేదించనున్నట్లు తెలిపారు. అనంతరం కాటా కొటేశ్వరం ఎఫ్ సి ఐ గోడౌన్ ను తనిఖీ చేసి, విజయవాడ వరద బాధిత కుటుంబాలకు 25 కేజీల చొప్పున బియ్యం పంపిణీ చేసే కార్యక్రమన్ని క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణా చేశారు.

వరద బాధితులను ఆదుకోవడంలో ....

మేము సైతం అంటూ రాజమండ్రి సెంట్రల్ జైల్ ఖైదీలు

-25,000 మంది బాధితులకు టమాటా బాత్ ప్యాకెట్లు

రాజమహేంద్రవరం, మేజర్‌న్యూస్ : విజయవాడ వరద బాధితులను ఆదుకోవడానికి రాజమండ్రి సెంట్రల్ జైలు ఖైదీలు మేము సైతం అంటూ పెద్దమనసుతో సాయానికి ముందడుగు వేశారు. జైలు పర్యవేక్షణాధికారి ఎస్ రాహుల్ నేతృత్వంలో పాతిక వేల మందికి టమాటా బాత్ (ఉప్మా) ప్యాకెట్లు సిద్ధం చేసి గురువారం తెల్లవారు జామున విజయవాడకు పంపించారు. జిల్లా కలెక్టర్ ప్రశాంతి ఆదేశాల మేరకు, జైళ్ల శాఖ డీజీ కుమార్ విశ్వజిత్ ప్రోద్బలంతో ఖైదీలు శ్రమించి టమాటా బాత్ తయారు చేశారు. ఒక్కో ప్యాకెట్ లోని 300 గ్రాముల ఉప్మాను ప్రత్యేక ప్యాక్ లలో పొట్లం గా కట్టారు. కలెక్టర్ గారి పర్యవేక్షణలో వీటిని విజయవాడలోని బాధితులకు అందించేందుకు పంపించారు. పర్యవేక్షణాదికారి దగ్గరుండి స్వీయ పర్యవేక్షణలో ఈ అల్పాహారం తయారు చేయించారు. గతంలో కరోనా సమయంలో కూడా రాజమండ్రి సెంట్రల్ జైలు ఖైదీలు లక్ష మాస్కులు తయారుచేసి (కుట్టి) ఇవ్వటం గమనార్హం. ఖైదీలు మానసిక పరివర్తన ద్వారా పెద్ద మనసు చేసుకొని ఇలాంటి విపత్తుల సమయంలో బాధితులను ఆదుకోవడంలో సెంట్రల్ జైల్లోంచే తమ వంతు మానవతా సహాయాన్ని అందించడం ఎంతో ఆనందమని సూపరింటెండెంట్ శ్రీరామ్ రాహుల్ పేర్కొన్నారు. ఆపదలో బాధితులను ఆదుకోవటం మానవత్వమని ప్రత్యక్ష నిదర్శనం అని అన్నారు. ఈ జల విపత్తు వేళ దాతలంతా స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఆయన కోరారు. ఈ అవకాశాన్నిచ్చిన జిల్లా కలెక్టర్, జైలు శాఖ డీజీలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కష్టపడిన ఖైదీలకు ఆయన ఈ సందర్భంగా ధన్యవాదాలు , అభినందనలు తెలిపారు.

విద్యాలోకానికి ఆదర్శప్రాయుడు డా. సర్వేపల్లి

సామర్లకోట, మేజర్ న్యూస్ : గొప్ప మేధావిగా, పవిత్ర మైన అధ్యాపక వృత్తి నుండి అత్యున్నత రాష్ట్ర పతిగా మన దేశానికి సేవలందించి విద్యాలోకానికి ఆదర్శ ప్రాయుడిగా నిలిచిన డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ సేవలు చిరస్మరణీయమని సామర్లకోట మున్సిపల్ ఛైర్పర్సన్ గంగిరెడ్డి అరుణ కృష్ణ అన్నారు.గురువారం సామర్లకోట పీఎం శ్రీ బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ హైస్కూల్ లో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, గణిత మెంటార్, హెచ్ ఎం తోటకూర సాయి రామకృష్ణ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయులు తాళ్లూరి వైకుంఠం దంపతులు దాతలుగా స్కూల్ ప్రాంగణం లో ఏర్పాటు చేసిన సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహాన్ని చైర్ పర్సన్ ఆవిష్కరించారు. దాత వైకుంఠం విగ్రహ స్థాపనకు కృషి చేయడం పట్ల అభినందనలు తెలిపారు. అనంతరం స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ అక్కిన చక్రధర్, వార్డ్ కౌన్సిలర్ బలుసు వాసు ల ఆధ్వర్యంలో జాతీయ స్థాయి గణిత మెంటార్ గా గుర్తింపు పొందిన ప్రధానోపాధ్యాయులు తోటకూర సాయి రామకృష్ణ ను ఆహ్వానితులు, టీచర్లు సమక్షంలో ఘనంగా సత్కరించారు.

పెద్దాపురం డివిజన్‌లో వర్షపాతం వివరాలు

పెద్దాపురం,మేజర్‌న్యూస్ : పెద్దాపురం డివిజన్‌లోని 11 మండలాలలో గురువారం నమోదైన వర్షపాతాల వివరాలు. కోటనందూరు మండలం 5.4 మి.మీ., తుని 8.4 మి.మీ., రౌతులపూడి 30.4 మి.మీ., శంఖవరం 12.0 మి.మీ., ఏలేశ్వరం 9.8 మి.మీ., జగ్గంపేట 2.6 మి.మీ., కిర్లంపూడి 3.8 మి.మీ., ప్రత్తిపాడు 6.6 మి.మీ., తొండంగి 3.4 మి.మీ., పెద్దాపురం 4.6 మి.మీ., గండేపల్లి 4.0 మి.మీ., వర్షపాతం నమోదైనట్లు ఆర్డీఓ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.

విద్యాలోకానికి ఆదర్శప్రాయుడు డా.సర్వేపల్లి రాధాకృష్ణన్

- మహారాణి కళాశాల ప్రిన్సిపల్ డా.జి.జ్యోతిర్మయి

పెద్దాపురం రూరల్,మేజర్‌న్యూస్ : గురువారం గురు పూజోత్సవం పురస్కరించుకుని, పెద్దాపురం మహారాణి కళాశాలలో విద్యార్థులు ఏర్పాటు చేసిన గురుపూజోత్సవ కార్యక్రమం కళాశాల కరస్పాండెంట్ జాస్తి రమేష్ సూచనల మేరకు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగాకళాశాల ప్రిన్సిపల్ డా.జి.జ్యోతిర్మయి పాల్గొని డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి మాట్లాడుతూ గొప్పమేధావిగా పవిత్రమైన అధ్యాపక వృత్తి నుండి అత్యున్నత రాష్ట్రపతిగా మన దేశానికి సేవలందించి, విద్యాలోకానికి ఆదర్శప్రాయుడుగా నిలిచిన డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ సేవలు చిరస్మరణీయమని ఆమె పేర్కొన్నారు. ప్రతీ సంవత్సరం సెప్టెంబర్ 5వ తేదిన ఆయన జయంతిని మనం ఘనంగా గురుపూజోత్సవం చేసుకుంటున్నామని ఆమె పేర్కొన్నారు. గురువుల వల్ల విద్యార్థులు అత్యున్నత శిఖరాలు అధిరోహించాలని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, కళాశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వట్టిగడ్డలో ఫ్యామిలీ డాక్టర్ వైద్య సేవలు

రాజవొమ్మంగి, మేజర్‌న్యూస్ : మండలంలోని వట్టి గడ్డ గ్రామంలో గురువారం ఫ్యామిలీ డాక్టర్ వైద్య సేవలు అందించారు. వివిధ రుగ్మతులతో బాధపడుతున్న52 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అంద చేశారు. ప్రతి ఒక్కరు కాచి చల్లార్సిన నీరు త్రాగాలని జ్వర లక్షణాలు కనిపించినట్లు అయితే వెంటనే హెల్త్ సెంటర్లకు వచ్చి రక్త పరీక్షలు చేయించుకోవాలి అన్నారు. వైద్య అధికారి సుష్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి లక్ష్మణ్, ఏ ఎన్ ఎం సన్యాసమ్మ, హెచ్ వి రమా బాయి, 104 డిఈఓ శ్రీనివాస్, పైలెట్ కనకరాజు, ఆశా వర్కర్లు అమ్మి రాజు, దుర్గ, కుమారి వైద్యసేవలు అందించారు.

వరద సహాయక చర్యల్లో కమిషనర్ భావన

– విజయవాడ నగరపాలక సంస్థ 63వ డివిజన్ స్పెషల్ ఆఫీసర్‌గా విధుల నిర్వహణ

కాకినాడ, మేజర్‌న్యూస్ : భారీ వర్షాల నేపథ్యంలో అతలాకుతలంగా మారిన విజయవాడలో వరద సహాయక చర్యలను ప్రభుత్వం ముమ్మరం చేసిన విషయం అందరికీ తెలిసిందే. గత నాలుగు రోజులుగా ప్రభుత్వ యంత్రాంగం మొత్తం ఈ సహాయక చర్యలో తలమునకలైంది. వరద సహాయక చర్యలను పర్యవేక్షించే బాధ్యతను కొందరు ఐఏఎస్ అధికారులకు ప్రభుత్వం అప్పగించింది. దీనిలో భాగంగా కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన ఐఏఎస్ ను విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని 63వ డివిజన్ కు స్పెషల్ ఆఫీసర్‌గా నియమించారు. గత మూడు రోజులుగా కమిషనర్ వరద బాధితుల సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. బాధితులను పునరావాస కేంద్రాలకు తరలించడంతోపాటు, వారికి అవసరమైన ఆహార పంపిణీ వంటి సహాయక చర్యలను కమిషనర్ పర్యవేక్షిస్తున్నారు. బాధితులకు అవసరమైన సాయం చేయడంతో పాటు, ముంపు నీటి నివారణ, పారిశుధ్య పనులను దగ్గరుండి పరిశీలిస్తూ బాధితులకు భరోసా కల్పిస్తున్నారు.

సామాజిక కార్యక్రమాల ద్వారా 'ఎల్ఐసి' సేవలు

రంపచోడవరం, మేజర్‌న్యూస్ : ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజన ప్రజలకు ఎల్ఐసి ద్వారా పలు సామాజిక సేవా కార్యక్రమాలను వారోత్సవాలు సందర్భంగా చేపట్టడం జరుగుతుందని ఎల్ఐసి రాజమండ్రి డివిజన్ సీనియర్ డివిజనల్ మేనేజర్ కె.సంధ్యారాణి పేర్కొన్నారు. జీవిత బీమా సంస్థ ఎల్ఐసి 68వ వార్షికోత్సవ వారోత్సవాల సందర్భంగా సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా గురువారం గంగవరం మండలం కొరముగొంది గ్రామంలో 100 మంది గిరిజన కుటుంబాలకు 70 వేల రూపాయలు విలువైన నిత్యావసర సరుకులు రాజమండ్రి ఎల్ఐసి రాజమండ్రి డివిజన్ సీనియర్ డివిజనల్ మేనేజర్ కె.సంధ్యారాణి, మార్కెటింగ్ మేనేజర్ సత్యనారాయణ సాహు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గోకవరం బ్రాంచ్ మేనేజర్ విద్యాసాగర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీనియర్ డివిజనల్ మేనేజర్ సంధ్యారాణి మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు బీమా ఆవశ్యకతను తెలుసుకోవాలన్నారు. ఏజెన్సీ మారుమూల ప్రాంతాల్లో గిరిజన ప్రజలకు ఎల్ఐసి ద్వారా పలు సామాజిక సేవా కార్యక్రమాలను వారోత్సవాలు సందర్భంగా చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రతీ ఒక్కరూ తమ సంపాదనలో కొంత మొత్తం పొదుపు చేసి బీమా పాలసీ తీసుకోవడం ద్వారా కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించుకోవాలని కోరారు.

అనంతరం గంగవరం గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలిక ఉన్నత పాఠశాలలో జరిగిన ప్లాంట్ ఏ లైఫ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉన్నత పాఠశాల ఆవరణలో పలుచోట్ల ఆమె మొక్కలను నాటారు. అనంతరం జరిగిన గురుపూజ వేడుకల్లో ఆమె పాల్గొని ప్రసంగించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ,డిప్యూటీ వార్డెన్ లావణ్య, సోషల్ టీచర్ ఉమాదేవి సీనియర్ టీచర్ లక్ష్మి తదితరులను ఎల్ఐసి తరపున ఘనంగా సన్మానించారు .ఈసందర్భంగా ఆమెమాట్లాడుతూ పాఠశాలలో చదువుకునే పేద మెరిట్ విద్యార్థులకు ఎల్ఐసి ద్వారా గోల్డెన్ జూబ్లీ స్కాలర్ షిప్ అందించడం జరుగుతుందని వీటికి దరఖాస్తులు చేసుకోవాలని ఆమె సూచించారు.

గంగవరం ఆశ్రమ బాలిక ఉన్నత పాఠశాలలో 10వ తరగతిలో 500 పైబడి మార్కులు సాధించిన ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాల వారికి 10,000, 5,000; 2,500 చొప్పున నగదు ప్రోత్సాహక బహుమతులు అందిస్తామని ఈ సందర్భంగా సీనియర్ డివిజనల్ మేనేజర్ సంధ్యారాణి ప్రకటించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో సిఆర్ఎం మేనేజర్ వై శ్రీనివాసరావు ఓఎస్ మేనేజర్ రేఖ, సేల్స్ మేనేజర్ బి.శ్రీనివాస్, ఉద్యోగుల యూనియన్ ప్రధాన కార్యదర్శి యమ్.కోదండరామ్, ఇతర నాయకులు, గనేయ్యా, విశ్వనాథ్, బి.శ్రీనివాస్, ఈశ్వరరావు, వీర కిషోర్ మరియు గోకవరం ఎల్ఐసి ఏజెంట్స్ యూనియన్ కార్యదర్శి నాగరాజు, కోశాధికారి వెంకన్న దొరఇతర నాయకులుగోపినద్ గుప్తే, జె.కె.పట్నాయక్, రామమూర్తి, సీ.జె.ఎస్. ప్రసాద్ లు పాల్గొన్నారు.

వరద బాధితులకు జనసైనికుల సాయం

ఆత్రేయపురం,మేజర్‌న్యూస్: వరదబారిన పడిఇబ్బందులు పడుతున్న విజయవాడ వాసులకు మేము సైతం అండగా వుంటమని కొత్తపేట జనసైనికులు ముందుకు వచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవణ్ కళ్యాణ్ పిలుపు మేరకు విజయవాడ వరద భాదితులకు సహాయం చేయడానికి కొత్తపేట నియోజకవర్గం వాడపల్లికి చెందిన జెఎస్‌పి గ్లోబల్ ఎన్ఆర్ఐ టీమ్ ఏపుగంటిసత్యసాయిబాబు సొంత నిధులతో సమకూర్చిన నిత్య అవసర సరుకులు గురువారం విజయవాడ తరలించారు. వాడపల్లి ఎన్ఆర్ఐ స్వగృహం నుండి 5000 వాటర్ బాటిల్స్, కొత్త చీరలు, ఫుడ్, నిత్యావసర సరుకులు వాహనంలో విజయవాడ వరద భాదితులకు తరలించారు. నియోజకవర్గం జనసేన పార్టీఇంచార్జిబండారుశ్రీనివాస్ వాహనానికి జెండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా బండారు శ్రీనివాస్ మాట్లాడుతూ మరింత సేవా దృక్పధంతో ప్రతిఒక్కరూ సమాజ సేవతో మెలగాలని పిలుపునిచ్చారు. ఎన్ఆర్ఐ ఏపుగంటి సత్య సాయిబాబును కార్యక్రమం చేపట్టినందుకు అభినందనలు తెలిపారు. జనసేన నాయకులు బండారు బాబీ,కాకులపాటీసత్య, ముదునూరి సుబ్బ రాజు, పైడికొండల నారాయణరావు, తూము బుద్ధుడు, ఏపుగంటీ సుబ్బారావు, పైడికొండల శేషారావు, తదితరులు పాల్గొన్నారు.

గురుపూజోత్సవం సందర్భంగా ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్, ఏబీఎం, డెవలప్మెంట్ ఆఫీసర్లకు సన్మానం

పెరవలి,మేజర్‌న్యూస్: గురు పూజోత్సవం సందర్భంగా సెప్టెంబర్ 5వ తేదీ గురువారం తణుకు లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ ఆవరణలో బ్రాంచ్ మేనేజర్ కే ఎస్ రాజశేఖర్, అసిస్టెంట్ మేనేజర్ కేశవ,డెవలప్మెంట్ఆఫీసర్స్‌జె వెంకటేశ్వరరావు, పరమహంస, శ్రీనివాస్, సుధీర్, మరియు ఇతర డెవలప్మెంట్ ఆఫీసర్లను తణుకు బ్రాంచ్ ఎల్ఐసి ఏజెంట్లు ఘనంగా సన్మానిం చారు. ఈ సందర్భంగా ఏజెంట్ యూనియన్ నాయకులు మాట్లాడు తూ విద్య అజ్ఞానాన్ని దూరం చేస్తుందని జీవితాన్ని వెలుగుతో నింపుతుందని ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందని సంస్కారాన్ని నేర్పుతుందని విలువలు కట్టుబడి ఉండేలా చేస్తుందని అట్టి విద్యను ప్రసాదించిన గురువులకు శతకోటి వందనాలు అన్నారు. ఈ సందర్భంగా ఎల్ఐసి లో ఓనమాలు నేర్పించి చక్కటి క్రమశిక్షణతో ప్రజలకు ఇన్సూరెన్స్ అందిస్తూ సేవ చేసుకునే అదృష్టాన్ని కల్పించిన డెవలప్మెంట్ ఆఫీసర్లకు చీఫ్ లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైజర్లకు ఏజెంట్లు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తణుకు బ్రాంచ్ ఏజెంట్లు పిఎల్‌నరసింహారావు,సత్తి పాండు రంగారెడ్డి, సలాది ఉదయభాస్కరరావు, బొలిశెట్టి రామనాథ్, రవి రామకృష్ణ, ప్రసాద్, రాజా, ఊటగోవిందరాజు, కేదార్శెట్టి శ్రీనివాస్, నార్ని వీర వెంకట్రావు, గంటి శ్రీనివాస్, సుందర్రావు, వై వి శ్రీనివాస్, మూర్తి, జగ్గారావు, యాల్ల సత్యనారాయణ, నూనె కృష్ణ ప్రసాద్, రంగారెడ్డి, ఏ రామారావు తదితరులు పాల్గొన్నారు.

సింగిల్ ఇండో ద్వారానే వినాయక విగ్రహ ప్రతిష్టకు అనుమతి

–సిఐ లక్ష్మణరావు

జగ్గంపేట, మేజర్‌న్యూస్ : సింగిల్ ఇండో ఆన్లైన్ ద్వారా జగ్గంపేట నియోజకవర్గ పరిధిలోని విగ్రహ ప్రతిష్టలు చేసేవారు ఆన్లైన్ దరఖాస్తు చేసుకోవాలనిజగ్గంపేట సీఐలక్ష్మణరావు పత్రికా ముఖంగా తెలిపారు.గురువారం ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వినాయక విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలకు గాను నియోజవర్గ ప్రజలకు పలు సూచనలు చేశారు.జిల్లా ఎస్పీ విక్రాంత్ పటిల్ పెద్దాపురం డిఎస్పి లలిత కుమారి. ఆదేశాల మేరకు నియోజవర్గ పరిధిలో విగ్రహ ప్రతిష్ట సంబంధిత కమిటీలు సింగిల్ ఇండో ఆన్లైన్ పద్ధతి ద్వారా పూర్తి వివరాలను తెలుపుతూ దరఖాస్తు చేసుకుంటే వాటిని గమనించిన అనంతరంనాన్ అబ్జెక్షన్ సర్టిఫికెట్ను ఆన్లైన్ ద్వారా నే జారీ చేయగలమని ఆయన అన్నారు ఈ పద్ధతి ద్వారా పోలీస్ స్టేషన్లో చుట్టూ ఎప్పటిలాగే తిరగవలసిన అవసరం లేదని ఆయన అభిప్రాయపడ్డారు. విగ్రహ ప్రతిష్ట ఏర్పాటు చేసే కమిటీలు విగ్రహం దగ్గర రాత్రులుతప్పనిసరిగా కాపలా ఉండాలని ఆయన అన్నారు. విగ్రహం సైజును బట్టి సీసీ కెమెరాలు ఏర్పాటు కూడా చేయవలసిన అవసరం ఉందని ఆయన అన్నారు గణపతి నవరాత్రులు అన్ని రోజులలో ప్రజలు విద్యుత్ దీపాల దగ్గర పలు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన తెలిపారు విగ్రహ ప్రతిష్ట వద్ద పోలీస్ అనుమతి అనంతరం క్యూఆర్ కోడ్ను విడుదల చేస్తామని విడుదల చేసిన క్యూఆర్ కోడ్ ను విగ్రహం వద్దనే పక్కనే పెట్టాలి అన్నారు పోలీస్ తనిఖీల్లో భాగంగా క్యూఆర్ కోడ్ లేని విగ్రహ ప్రతిష్ట లను వెంటనే తొలగించగలమని అందువలన తప్పనిసరిగా క్యూఆర్ కోడ్ ను సింగిల్ ఇండో ఆన్లైన్ పద్ధతి ద్వారా పొందాలి అన్నారు నిమజ్జన సమయంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని లేకపోతే కఠిన చర్యలుపోలీస్ శాఖ ద్వారా అమలు చేయబడతాయని ఈ విధంగా సూచించారు.

పిఠాపురంలో జిల్లా కోర్టు నూతన భవనం ప్రారంభం

–వర్చువల్ విధానంలోశిలాఫలకం ఆవిష్కరించిన ప్రధాన న్యాయమూర్తి ధీరజ్ సింగ్ ఠాకూర్

–కోర్టు సముదాయాన్ని ప్రారంభించిన జిల్లా జడ్జి గంధం సునీత

పిఠాపురం, మేజర్ న్యూస్ : పిఠాపురంలో నూతన కోర్టు భవనాన్ని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ధీరజ్ సింగ్ ఠాకూర్ వర్చువల్ విధానంలో శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. కోర్టు సముదాయాలను జిల్లా జడ్జి గంధం సునీత ప్రారంభించారు. సర్వమత ప్రార్థనలు, గురువులతో ప్రత్యేక ప్రార్థనలతో కోర్టు భవనాలు ప్రారంభమయ్యాయి. శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి కోర్టు హాలును న్యాయ మూర్తులు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి గంధం సునీత మాట్లాడుతూన్యాయవాదులు, పిఠాపురం బార్ అసోసియేషన్ సహకారం మరువలేనిదన్నారు. 12వ అదనపు జిల్లా జడ్జి వాసంతి మాట్లాడుతూ ప్రముఖ పుణ్యక్షేత్రం పిఠాపురంలో మంచి కోర్టు భవనం నిర్మించడం, తాను ఇక్కడ పనిచేస్తుండగా ఈ కార్యక్రమం పూర్తి కావడం తన జీవితంలోమర్చిపోలేనిదనిఅన్నారు.ఈ కార్య క్రమంలో సీనియర్ జడ్జి బాబు,జూనియర్ సివిల్ జడ్జిలు విజయ రామేశ్వరి, వెంకటఅపర్ణ, పిఠాపురం బార్ అసోసియేషన్ అధ్యక్షులు మేరుగు రాజారావు, బార్ అసోసియేషన్ సభ్యులు, పెద్ద సంఖ్యలో జిల్లాలోని పలు కోర్టుల నుండి వచ్చిన న్యాయవాదులు,పబ్లిక్ ప్రాసి క్యూటర్లు, ఏజీపీలు,ఏపీపీలు,సీనియర్‌న్యాయవాదులు పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒక వ్యక్తికి జైలు

రామచంద్రపురం, మేజర్‌న్యూస్ : డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు ఆదేశాల మేరకు ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్‌లో భాగంగా జిల్లాలో, రామచంద్రపురం పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఆసాని తాతారావు (25) అనే వ్యక్తికి కోనసీమ జిల్లా రామచంద్రపురం అడిషనల్ జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మిజిస్ట్రేట్ కోర్టు జడ్జ్ నాగేశ్వర్ నాయక్ 15 రోజులు జైలు శిక్ష విధించడం జరిగిందని సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ తెలిపారు. ఎవరైనా ఆల్కహాల్ త్రాగి వాహనాలు నడిపినట్లయితే అటువంటి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సిఐ అశోక్ కుమార్ తెలిపారు.

అవినీతిపరుల ధ్వంస రచన, ప్రకృతి విధ్వంస రచన

– బెజవాడ జల ప్రళయం ఎవరి పాపం? – పాలకుల ధ్వంస రచనలు అర్థం చేసుకోలేని సామాన్య ప్రజలదా?
– లేక అవినీతిలో కూరుకుపోయిన పాలకవర్గాలదా?
– లేక నైపుణ్యం లేని నిపుణులదా? – భారత విప్లవ కమ్యూనిస్టు పార్టీ (ఆర్‌సిపిఐ)

కాకినాడ,మేజర్‌న్యూస్ : ప్రళయలు, వరదలు, కుంభవృష్టి, అనావృష్టి, భూకంపాలు,ఇలా ప్రకృతి ఎందుకు విశ్వరూపం దాలుస్తుంది? జనం ప్రాణాలు కోలోప్తున్నారు? ఆస్థి నష్టం?ప్రభుత్వం ఎందుకు నిలవరించలేక పోతుంది?అసలు ఆ సమర్ధ్యం మనకు లేదా? నిధులు ఖర్చు ఎంత? ప్రజలు ఇస్తున్న విరాళాలు ఏమౌతుంది? అసలు విపత్తులు వస్తే ఎలా ముందస్తు చర్యలు తీసుకోవాలో ప్రణాళికలు లెవా? దేశం ప్రపంచంలో ఇతర దేశాలతో పోటీకి అర్ధంఏంటి?అసలు ఈపాపం ఎవరిది... ఇలా ఎన్నో ప్రశ్నలు మదిలో తిరిగుతున్నాయి.....డబ్బు, సంపాదన, సుఖాలు, సౌకర్యలు కోసం నిలువెత్తు మనిషిని స్వార్థం కబలించినప్పుడు, గుడ్డి వాడైన మనిషి రాబోయే విపతులను ఎలా చూడగలడు?చూసినా ఎలా చెప్పగలడు ? వ్యాపారం పేరుతో డబ్బు సంపాదనకు దాసుడై ప్రకృతిని నాశనం చేసినప్పుడు "వేర్ దేర్ ఈజ్ యాక్షన్ దేర్ ఇస్ ఈక్వల్ అండ్ ఆపోజిట్ రియాక్షన్" అన్న సూత్రం ప్రభుత్వ యంత్రాంగానికి గుర్తులేదా ,..ప్రకృతికి విరుదంగా జరిగే రచనకు, ప్రకృతి తిరిగి ధ్వంస రచన తప్పక చేస్తుంది, ప్రకృతి సూత్రాలకు లోబటి పరిపాలన జరిగినపుడే ఇలాంటి విపత్తులు నుండి మానవాళి రక్షింపపడుతుంది. చెరువులు, కాల్వలు, నదులు కబ్జా చేసి రియల్ ఎస్టేట్ పేరుతో వ్యాపారం చేస్తే, అక్రమ ఇసుక తవ్వకాలు చేస్తుంటే, వాటికీ పరిపాలన యంత్రంగం అవినీతి, మంత్రుల కమిస్సన్లు కక్కుర్తి తోడైతే జల ప్రయాళం ధ్వంస రచన చేయక ఏమి చేస్తుంది... ఎప్పటికైనా ప్రకృతిని కాపుడు కుంటే మనం కాపాడుబడతాం అన్న సూత్రని ఎరిగిన జాగురుకత తో ఉన్నపుడే ఇలాంటి విపత్తులు నుండి రక్షింపబడతాం.

కృష్ణా నది తీరాన అక్రమ కట్టడాలను కూల్చి వెయ్యకపోతే, పుడమి తల్లి పుడమేరు నది తీరాన ప్రక్షాళన చేపట్టకపోతే, అక్రమ ఇసుక తవ్వకాలను అరికట్టకపోతే మళ్లీ ఇలాంటి విపత్తులు చవిచూడక తప్పదు.. గత ప్రభుత్వాలు చేసిన పాపాలకి ఈ విపత్తును అంటగడుతున్నటువంటి ప్రస్తుత ప్రభుత్వాల తీరు చూస్తుంటే హాస్యాస్పదంగా ఉన్నది, గత ప్రభుత్వాలు చేసిన పాపాలైతే పాలకవర్గ యంత్రాంగం ఎందుకు ముందస్తు అంచనాలు వేయలేకపోయింది ముందుగా ఎందుకు హెచ్చరిక చేయలేకపోయింది,ఆ సామర్ధ్యం నైపుణ్యం ఆ టెక్నాలజీ మన వద్ద లేదా ఆన్న సామాన్య ప్రజల ప్రశ్నలకు ప్రస్తుత ప్రభుత్వం ఏం సమాధానం చెబుతుంది. ఇదే ప్రశ్న గత పాలకవర్గానికి కూడా వర్తిస్తుందన్న సంగతి మర్చిపోకూడదు, ఎందుకంటే ఇక్కడ నష్టపోయింది పరిపాలించబడుతున్న సామాన్య ప్రజలు. ప్రభుత్వాలు అనువాయిదాలు, షిప్పులు ప్రయోగాలు పేరుతో సముద్రంలో గల్లంతయిన ప్రజలను కాపాడ్డానికి టెక్నాలజీ పేరుతో వేలకోట్ల రూపాయలను ఖర్చు పెడుతూ విన్యాసాలు చేస్తున్నారు , కానీ నగరాలలో చిన్నపాటి వరదలకు 30 మందికి పైగా ప్రాణాలు కోల్పోతే కాపాడే దిక్కే లేదు. ఇతర దేశాలతో పోటీ అంటే ఆయుధ సంపత్తిలోనూ, షిప్పులు విమానాలు కాదు, యంత్రాంగా పరిపాలనలో పోటీపడాలి, ప్రజా హక్కులను ప్రజల ప్రాణాలను నిలబెట్టాలి.బెజవాడ ప్రజలు ఇప్పటికైనా వాస్తవాలు తెలుసుకోవాలి, ఇలాంటి సమస్యలకు శాశ్వత పరిష్కారం కొరకు కృషి చేయాలి, లేకుంటే జల ప్రళయం బెజవాడ కనకదుర్గ ముక్కుపుడక తాగే దాకా అవినీతిపరులు ధ్వంస రచనలు చేస్తూనే ఉంటారు.

ఎల్ఐసిని నిర్వీర్యం చేసేందుకు కుట్ర

-ఐఆర్డిఏ విధానాలపై ధ్వజమెత్తిన ఏజెంట్లు

పెరవలి,మేజర్‌న్యూస్ : దేశానికి దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నుముకల నిలబడుతున్న ఎల్ఐసి సంస్థను నిర్వీర్యం చేసే ఉద్దేశంతో ప్రైవేటుకు దారాదత్తం చేసే విధంగా ఐఆర్డీఏ సంకుచిత నిర్ణయాలు తీసుకుంటుందని వాటికి వ్యతిరేకంగా మన ఎల్ఐసి ఏజెంట్లు అందరం పోరాడవలసిన ఆవశ్యకత ఉందని ఎల్ఐసి ఏఓఐ జోనల్ జనరల్ సెక్రెటరీ పిఎల్ నరసింహారావు అన్నారు. సెప్టెంబర్ 5వ తేదీ గురువారం ఎల్ఐసి ఏఓఐఆల్ ఇండియా కమిటీ పిలుపుమేరకు యావత్ భారత దేశంలో ఈరోజు గేట్ మీటింగ్లు నిర్వహించి ఐఆర్డీఏ తీసుకు వస్తున్న తీసుకున్న సంకుచిత నిర్ణయాలను ఏజెంట్లు అందరికీ వివరిస్తున్నామని అందులో భాగంగా తణుకు ఎల్ఐసి బ్రాంచ్ ఆవరణలో గేటు వద్ద సమావేశం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలియజేశారు. డిజిటలైజేషన్ విధానం పేరుతో చిన్న స్థాయి ఏజెంట్లు తీవ్ర ఇబ్బందులు గురిచేస్తూ ఉందని ఇందులో భాగంగా పేపర్ లెస్ విధానంతో ఏజెంట్స్ వ్యవస్థను నిర్వీర్యం చేయాలని చూస్తున్నారని ఆయన మండిపడ్డారు. జీవిత బీమారంగాన్ని జీఎస్టీ నుండి ఎల్ఐసి ప్రీమియం ఆదాయ పన్ను నుండి మినహాయించాలని పాలసీ ప్రీమియం 5 లక్షల దాటి ఉన్న పాలసీలపై వచ్చే ఆదాయానికి పన్నును ఉప సంహరించుకోవాలని జీవిత బీమా రంగంలో ఎఫ్డిఐ ని 74% శాతానికి పెంచడానికి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలియజేశారు. ఎల్ఐసి ని కాపాడేందుకు భవిష్యత్తులో మరిన్ని పోరాటాలు చేయనున్నట్లు ఆయన అన్నారు. ఎల్ఐసి ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా సిఐటియు అనుబంధంగా ఉంటూ ఎల్ఐసి ఏజెంట్లు సంక్షేమానికి నిరంతరం పోరాడుతూ అనేక విజయాలు సాధిస్తూ వచ్చిన వస్తున్న సంగతిని ఏజెంట్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఐఆర్డీఏ ఇటీవల కాలంలో తీసుకుంటున్న నిర్ణయాలకు వ్యతిరేకంగా నినాదాలు ఇచ్చారు. భీమాసుగం, భీమావిస్తార్, బీమావాహక్, భీమాట్రినిటీ, భీమావిట్రాగ్, జీవన్సమర్థ, మరియు బిడ్డర్ వ్యవస్థలను నిలుపుదల చేయాలని ఏజెంట్లు అందరూ ముక్తకంఠంతో కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి జోనల్ జనరల్ సెక్రెటరీ పి.ఎల్ నరసింహారావు తో పాటు ఎల్ఐసి ఏవోఐ తణుకు బ్రాంచ్ గౌరవాధ్యక్షుడు సత్తి పాండురంగారెడ్డి, ఎల్ఐసి ఏవోఐ తణుకు బ్రాంచ్ అధ్యక్షులు సలాది ఉదయభాస్కరరావు, సెక్రెటరీ మడిచర్ల రవిరామకృష్ణ, ట్రెజరర్ ప్రసాద్, ఏజెంట్ యూనియన్ నాయకులు పోలిశెట్టి శ్రీనివాస్, బొలిశెట్టి రామనాథ్, చవ్వాకుల వెంకటేశ్వరరావు, బల్ల బాలకృష్ణ, సాంసంన్, విజయ్, గంటి శ్రీనివాస్, వినయ్ రాజా, సుందరం, ఊట గోవిందరాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గురు పూజోత్సవ కార్యక్రమం

–ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించిన ఎమ్మెల్యే

అనపర్తి,మేజర్‌న్యూస్ : మండలంలోని, పొలమూరు గ్రామంలో డిఎన్ఆర్ గ్రౌండ్స్‌లో గురుపూజోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రముఖ పారిశ్రామికవేత్త ద్వారంపూడి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా విద్య ప్రదాత డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ద్వారంపూడి లక్ష్మీదేవి స్మారక ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారమునకు ఎన్నికైన ఉపాధ్యాయులకు ఎమ్మెల్యే ఘనంగా సత్కరించి జ్ఞాపకాలు బహుకరిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ గురువులను పూజించుకోవడం మన సాంప్రదాయమని ఇంతటి మహోత్తర కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన ద్వారంపూడి నారాయణరెడ్డికి అభినందనలు తెలియజేశారు. విద్యావ్యవస్థకు ఆదర్శప్రాయుడు గొప్ప మేధావిగా, పవిత్ర మైన అధ్యాపక వృత్తి నుండి అత్యున్నత రాష్ట్ర పతిగా మన దేశానికి సేవలందించి విద్యాలోకానికి ఆదర్శ ప్రాయుడిగా నిలిచిన వ్యక్తి డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ అని,ఆయన సేవలు చిరస్మరణీయమని, విద్యార్థులు అందరూ అయినా ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. చదువుతూనే జ్ఞానం పెరుగుతుందని,చదువు లేకపోతే అజ్ఞానులుగా మిగిలి పోతారని అందరూ చదువుకోవాలి,అందరికీ చదువు అందాలనే ఉద్దేశంతో సర్వేపల్లి పని చేస్తారని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ ద్వారంపూడి ఈశ్వర్ రెడ్డి, హై స్కూల్ కమిటీ చైర్మన్ వి. నాగేశ్వరరావు, ఎన్డీఏ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పిఎం జన్ మాన్ సద్వినియోగం చేసుకోండి- ఎంపిడిఓ

అల్లవరం,మేజర్‌న్యూస్ : మండలంలోని బెండ మూరులంక గ్రామం లో గురువారం సాయంత్రం ప్రధాన మంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ పథకం ద్వారా షెడ్యూల్డ్ తెగలలో అత్యంత వెనుకబడిన చెంచుల అభివృద్ధికి గల అవకాశాలు వివరించడం జరిగింది. సర్పంచ్ బర్రె సీతారత్నం అధ్యక్షతన నిర్వహించిన ఈ సభలో ఎంపిడిఓ బి.కృష్ణ మోహన్ మాట్లాడుతూ గ్రామంలోని 17 చెంచు కుటుంబాలకు ఈ పథకం ద్వారా పక్కా గృహాలు, వాటర్ ట్యాప్స్, మరుగు దొడ్లు, గ్యాస్ కనెక్షన్లు, విద్యుత్ కనెక్షన్, వారి ప్రాంతానికి సీసీ రోడ్ వంటివి ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ముత్యాల రామకృష్ణ, మండల కోఆప్షన్ సభ్యులు పల్లి జేమ్స్ రాజు, స్థానిక నాయకులు యాళ్ల భాస్కర వెంకట తమ్మయ్య నాయుడు, పినిశెట్టి శ్యామలరావు, గుర్రం శ్రీనివాసరావు, ఎంపీడీఓ బి.కృష్ణ మోహన్, తహసీల్దార్ వి.వి.ఎల్. నరసింహారావు, ఏఈ లు సంపన్, స్వామి, శ్రీనివాస్, ట్రైబల్ వెల్ఫేర్ శాఖకు చెందిన కుడుపూడి మహేష్, ఎంఈఓ కిరణ్ బాబు, ఏఓ సత్యనారాయణ, ఈఓఆర్డీ సత్యనారాయణ, కార్యదర్శి చిక్కం శ్రీను, వివిధశాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు సత్కారం

సామర్లకోట,మేజర్‌న్యూస్ : సామర్లకోట మండలం నుండి ఎలిమెంటరీ విభాగ